Reg. No. 1118. 316047 నిడివత్రిక అణ్ణార.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA, MADRAS. THURSDAY. 20 4 1944 No. 17

సెబాస్టపోల్ సింహద్వారంలో భీకర సంగ్రామం

బాలక్లావా రష్యనులవశమైనది

నల్లసముద్రతీరంలో నిరుమేనియా ప్రధాన రేవుస్థలం, రైల్వేజంక్షనుపై దాడి

మాస్కో, ఏప్రిలు 18:— బాలక్లావా రష్యనుల వశమైనది. సెబాస్టపోల్ రేవుకు ఈశాన్యాన 8 మైళ్లలో బాలక్లావా ఉన్నది.

రెండుకిమ్మట పర్వతప్రాంత ద్వీపకల్పం ఒకటున్నది. బాలక్లావానుండా ఒక నౌకామార్గమే ఒక పర్యాయం వెళ్లగలదు; ప్రవేశమార్గం చాల ఇరుకైనది. చాల పెద్ద నౌకలకు సైతం బాలక్లావా ఆశ్రయం ఇవ్వగలదు.

శత్రు 'డంకర్కియం' భగ్నం

సెబాస్టపోల్ నుండి 'డంకర్కియం' చేయవలెనని శత్రువులు సంకల్పించినప్పటికీ, అది సాధ్యంకానిపని. అది సాధ్యాకారాదని రష్యన్ బలములు పట్టుకట్టి వున్నవి. సెబాస్టపోల్ నుండి నావికదళీ నట్లు కబురువచ్చినా, తక్షణం దానినెత్తి పై సోవియటు స్టార్మ్ పీక్ బాంబరు విమానాలు ప్రత్యక్షమవుతవి.

ఇప్పటికి శత్రుసైనికులను దాటివేయు ప్రయత్నించిన 9 నౌకలను రష్యనులు ధ్వంసంచేసినారు. 4నౌకలు ముసిగిపోయినవి. 5 నౌకలు మునుగుతూవుండేస్థితిలో వదలి రష్యన్ సైనికులు వచ్చినారు.

సెబాస్టపోల్ దక్షిణాన అమిత ఘోరంగా పోరు సాగుతున్నది. జనరల్ ఎరెమెంకో నడిపించిన రష్యన్ బలములు 200 గుట్టలను పట్టుకొని, జర్మనులు త్రోవలో వుంచిన మందుగనులను పీకివేసుకుంటూ, ఇతర ఆటంకాలను తొలగదోసుకుంటూ ముందుకు సాగివస్తున్నవి.

కొండలు, గుట్టలవున్న ఈ ప్రదేశంలో జర్మనులను సంరక్షణకు చాల సదుపాయములు గలవు.

సెబాస్టపోల్ సింహద్వారంద్వారా జర్మనులు అమితమొండిగా శత్రు పురోగమనాన్ని నిరోధిస్తున్నారు. నగరంలో కూడా వీధులలో సంరక్షణ ప్రయత్నములు జరిగినవని తెలుస్తున్నది.

కాన్‌స్టాంజాపై దాడి

నల్లసముద్రతీరంలోని రుమేనియా రేవు కాన్‌స్టాంజాపై సోవియటువిమానాలు దాడి జరిపినవి. కాన్‌స్టాంజా రేవుమాత్రమే కాక రైల్వేజంక్షన్ గాకూడా వుంటున్నది. దాని ఫలితంగా రేవు జంక్షనులలోని లక్ష్యములలో పెద్దగుంటలు లేగినవి. దాని కై ఎల్లిన విమానాలలో ఒకటి తిరిగి రాలేదు.

స్టానిస్లావ్ పట్టణానికి తూర్పున శత్రువు ఎదురుదాడులు నిరోధించబడినవి. శత్రు నష్టములు చాల అధికం.

నిన్న అన్నిరంగములలోను రష్యనులు 21 జర్మనుటాంకులను వెదగొట్టిరి, 86 శత్రువిమానాలను కూల్చిరి.

జర్మన్ సేనాని మరణం

టార్నోపోల్‌లోనుండి జర్మను సైనికులు వచ్చి, ఇతర జర్మన్ సైన్యాన్ని కలుసుకున్నారని నేడు జర్మన్ అధికార ప్రకటనలో వెల్లడిచేశారు. మేజర్ జనరల్ ఫాన్ నెర్న్‌డార్ఫ్ మరణించెనని కూడా ఆ ప్రకటనలో తెలియజేశారు.

ఇటలీ రంగంలో మిత్ర, శత్రు సైనికమైత్రి

కామన్సు సభలో ప్రశ్నోత్తరాలు

లండను, ఏప్రిలు 18:

ఇటలీలో గారిల్లియానో రంగంలో జర్మనులు, బ్రిటిషు తదితర మిత్రరాజ్య సైనికులు కలిసి ఒకే చర్చి సర్వీసులో పాల్గొన్నారట, నిజమేనా? అని కామన్సులో నేడు అడిగిన ప్రశ్నకు "నా కాసంగతిని గుర్తించి వర్తమాన మేమీ అందలేదని యుద్ధమంత్రి సర్ జేమ్స్ గ్రిగ్ బదులు చెప్పెను.

"కమాండింగ్ ఆఫీసర్ ఉత్తరువు పొందినమీదటనే ఆ సర్వీసు జరిగిందా? దీని విషయమైన రాయిటర్ వార్తను తమరు చదివినారా?" అని కామన్సులో మరొకప్రశ్న వేశారు. దానికి సమాధానంగా సర్ జేమ్స్‌గ్రిగ్ ఇట్లనెను. "చర్చి సర్వీసునుగురించి పంచమసైన్య రంగంనుండే రాయిటర్ ప్రత్యేకవిలేఖరి అందజేసిన వార్తలో ఇట్లున్నది: "జర్మన్ సైనికులు, మిత్రరాజ్య సైనికులు 400 గజములు ఎడంగా వున్నారు. ప్రాటెస్టెంట్, కాథలిక్ సంప్రదాయాల ననుసరించి రెండు సర్వీసులు జరిగినవి. ఆ కత్తియలోని జర్మనుసైనికులకు కూడా సర్వీసు రేడియో ద్వారా వినిపించబడినది. కనుచూపు మేరలో ఫీల్డ్ ఆల్టర్ (యుద్ధభూమిలోని క్రైస్తవ ప్రతిని) వున్నటువంటి జర్మనులు తాత్కాలికంగా కాల్పులు మానివేసినారు."

విమాన ప్రమాదము

కాన్పూరు, ఏప్రిల్ 18:

ఆర్. ఎ. ఎఫ్. విమాన మొకటి గత రాత్రి కాన్పూరుదగ్ధ కూలెను. విమానములోనివారు 7 గురు చనిపోయిరని అనుచున్నారు. అ. ప్రె.

ముసోలీనీ అధ్యక్షతను ఫాసిస్టుసమావేశం

లండను, ఏప్రిల్ 18:

ముసోలీనీ నేడుదయం ఫాసిస్టుప్రభుత్వ మంత్రిమండలి సమావేశానికి అధ్యక్షత వహించెనని రోమ్‌రేడియో ప్రకటించెను. ఈయనకు ఇటీవల అస్వస్థతగా వుండెనని ప్రకటింపబడినది.

మరొకసంవత్సరంపాటు రాష్ట్రాలలో గవర్నర్లకునిరంకుశాధికారాలు

93-వ సెక్షనుకింద అధికారకాలపరిమితి పొడుగింపు

ఆగస్టు అల్లరులకు బాధ్యులు కాంగ్రెస్‌వారేనని కామన్సుసభలో ఇండియామంత్రి ఆరోపణ

లండన్, ఏప్రిల్ 18: భారతదేశంలో 93 వ సెక్షనుకింద గవర్నర్ల పరిపాలనాధికార కాలపరిమితిని మరొక సంవత్సరంపాటు పొడిగించాలనే ప్రతిపాదనపై కామన్సుసభలో చర్చ జరిగింది. ఈ చర్చ కొద్దిసేపు మాత్రమే జరిగినప్పటికీ, ఉద్రేకమైన ధోరణిలోనే నడచింది. భారతదేశం విషయంలోను, బర్మా విషయంలోనూ చేసిన రెండు ప్రతిపాదనలు పార్లమెంటులో ఆమోదింపబడినవి.

ప్రజాక్షోభ్యంలో విద్రోహచర్యలను రెచ్చగొట్టడానికీ, ఇండియాప్రభుత్వ కార్యకలాపాలను స్తంభింపచేయడానికీ ప్రారంభమైన ఉద్యమను మంతటికీ బాధ్యులు ఇంచుమించు కాంగ్రెస్ నాయకులే తప్పక అయివుండా లని ఇండియామంత్రి అమెరీ పార్లమెంటుసభ్యులకు తెలియజేశాడు.

1935 వ సంవత్సరపు ఇండియాప్రభుత్వ చట్టంకింద శాసనసభలద్వారా పరిపాలనను సాగించడానికి వీల్లేదని ఏ రాష్ట్రాలలో నైనా గవర్నర్లు అభిప్రాయపడినట్లయితే, ఆయా రాష్ట్రాల పరిపాలన విషయంలో సర్వాధికారాలను గాని, లేదా కొన్ని అధికారాలను గాని ప్రత్యేక ప్రకటన ద్వారా స్వీకరించడానికి తనకు అధికారం



వున్నదని అమెరీ తన ఉపన్యాసాన్ని ప్రారంభించాడు.

కాంగ్రెసు హైకమాండు ఆదేశం ఫలితం

అమెరీ ఇంకా ఈ కింది విషయాలను కూడా కామన్సుసభలో తెలియజేశాడు:

"ఎనిమిది రాష్ట్రాలలోవున్న కాంగ్రెసు మంత్రివర్గాలు రాజీనామా ఇవ్వవలసిందని 1939 అక్టోబర్నులో కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశించింది. ఇండియాప్రభుత్వ కార్యకలాపాలు జరగకుండా చికాకుపరచడానికీ, యుద్ధనిర్వహణంపట్ల తమకేమీ బాగ్యతలేదని స్పష్టపరచడానికి ఈ రాజకీయాలు ముఖ్యంగా ఉద్దేశించబడినవి."

కాంగ్రెస్ నిర్ణయం ఫలితంగా భారతదేశంలోని మొత్తం 11 రాష్ట్రాలలో ఐదురాష్ట్రాలలోని మంత్రివర్గాలు రాజీనామాలు ఇచ్చినవనీ, శాంతిభద్రతలరక్షణ విషయంలో మిగతా రాష్ట్రాలు బాగా సహకారాన్ని చూపుతున్నవనీ, యుద్ధకృషికి దోహదం చేస్తున్నవనీ శ్లాఘిస్తూ ఇండియామంత్రి అమెరీ ఇలా తెలియజేశాడు: "కాంగ్రెస్ ప్రోద్బలంఫలితంగా 1942 ఆగస్టులో ప్రమాదభరితమైన అల్లరులు చెలరేగినప్పుడు ఆ అల్లరులను జయప్రదంగా అణచివేసింది రాష్ట్రీయ అధికారులే గాని కేంద్రప్రభుత్వం కాదని జ్ఞాపకం వుంచుకోవడం అవసరమని చెబుతున్నాను.

దేశంలో జరిగిన అల్లరులకు బాధ్యత కాంగ్రెస్‌వారిదే నని, అమెరీ అనగానే, కార్మికసభ్యుడు సోరెన్సన్ అమెరీని ఇలా ప్రశ్నించాడు:

"ఈవిషాద సంఘటనలన్నీ వాస్తవంగా కాంగ్రెస్ రెచ్చగొట్టిందని మీ అభిప్రాయమా?"

"ఔను మమ్మాటికి ఔను" అని అమెరీ బదులుచెప్పాడు. ఇలాకూడా అన్నాడు: పెద్దపెట్టున విద్రోహచర్యలు జరగడానికీ, ప్రభుత్వకార్యకలాపాలను స్తంభింపజేయడానికీ బాధ్యులు కాంగ్రెస్ నాయకులే"

2 పేజీ చూడుడు

ద. ఆఫ్రికాకు ఎగుమతులను నిలుపవలెను

ప్రతీకారచర్య తీసికోవలెనను సూచన

న్యూఢిల్లీ, ఏప్రిలు 18:

దక్షిణాఫ్రికాను యెగుమతులను నిలిపి ఆర్థికంగా ప్రతీకార చర్యతీసికోవలెననీ, అసంధంగా నిలుపబడిన సరకులు దేశంలోని ప్రజలకు ఉపయోగపడును కాబట్టి నష్టమొందదనీ, యీ చర్యవల్ల సంక్రమించే ఇబ్బందులను రెండు దేశములందుండే భారతీయులు సంతోషపూర్వకంగా భరించెదరనీ, ఒక చిన్న పుస్తకద్వారా డా॥ లంకా సుందరము, న్యాయవాది భవానీదయాళ్, మొహమ్మదహుస్సేన్ గార్లు తెలియజేస్తున్నారు. తమవాదమును దృఢపరచుటకు లెక్కలను చూపికి. అ. ప్రె

జమ్నాదాస్ మెహతా గారి ప్రకటన

ఢిల్లీవర్గాలకు ఆశ్చర్యం కలుగజేసింది

న్యూఢిల్లీ, ఏప్రిలు 18:

భారతీయ కార్మిక ఫెడరేషనుకు ప్రభుత్వమువారు నెలనెలకూ 18 వేల రూ. లిస్తున్నారన్నది అబద్ధమని, మద్రాసునుండి జమ్నాదాసు మెహతాగారు చేసిన ప్రకటన ఇక్కడ ఆశ్చర్యం కలుగజేసినది. మెహతాగారు అమెరికా చేరుకున్నపుడు మద్రాసునుండి ఆయన ప్రకటన ఎలా వెలువడిందో అర్థమవటంలేదు. యుద్ధప్రచారంక్రింద ఈ డబ్బు ఇచ్చినట్లు బడ్జెటులో చూపబడియున్నది. అయితే ఫెడరేషన్‌కని స్పష్టంగా లేదు. అక్కౌంట్సు కమిటీసభ్యు డెవరైనా డా॥ అంబేద్కరుగారు చెప్పినదానిని గురించి ఎక్కువగా తెలిసికోవచ్చును.

గాంధిజీకి జ్వరంతగ్గినది

బొంబాయి, ఏప్రిల్ 18:— గత 48 గంటలలోనూ గాంధిజీకి జ్వరముతగ్గి ఆరోగ్యము తృప్తికరంగా అభివృద్ధి చెందుచున్నదని ప్రచురణశాఖ దైనందిన ప్రకటించెను. (అ. ప్రె.)

నేటాలు భారతీయుల నివాస హక్కులు

నిరోధచట్టం బదులు పరిశీలనాబోర్డు స్థాపన

జొహన్నెస్‌బర్గ్, ఏప్రిల్ 18:

నేటాలులో భారతీయ నివాస ప్రదేశ నిరోధచట్టమును గురించి నేటాలు భారత కాంగ్రెసు ప్రతినిధులు మరితరులు జోయాంగమంత్రి క్లార్కుసన్ గారితోను, ప్రధానమంత్రితోను చర్చించిన మీదట ప్రభుత్వమువారు యీ క్రింది నియమమునకు వచ్చినట్లు క్లార్కుసన్ గారు ప్రకటించిరి. ఇపుడు అమలులో ఉన్న నిరోధచట్టమునకు బదులు మరొక పద్ధతి చూడవలసినదని రాయబారం వచ్చినవారు కోరుటచేత, ఆయాప్రదేశములలో నివసించుటకు భారతీయులకు లైసెన్సు నిచ్చుటకు పరిశీలనార్థము, ఒక బోర్డును ఏర్పరచుటకు నిర్ణయింపబడినది దాని నిర్మాణము నేటాలు కౌన్సిలుచేయు ఆర్డినెన్సు ద్వారా జరుగును. ఆర్డినెన్సు ఆమోదింపబడగానే దర్బాను మొదలైన ప్రదేశములలో నిరోధచట్టము ఉపసంహరణ జరుగును. ఆర్డినెన్సుద్వారా నిర్మింపబడే బోర్డులో ఇద్దరు యూరోపియనులు, ఇద్దరు భారతీయులు ఉందురు. న్యాయశిక్షణ పొందిన యూరోపియను ఒకడు అధ్యక్షుడుగా ఉండును. (అ. ప్రె)

కోర్టులో పిచ్చివాడు

పోలీసు సబ్ ఇన్సుపెక్టరు ముక్కు కొరకప్రయత్నం

పాట్నా, ఏప్రిల్ 18:

నిన్న పాట్నా సివిల్ కోర్టులో పిచ్చివాడని చెప్పబడు నొకడు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుపైకి లంఘించి కొరకప్రయత్నించినప్పుడు పోలీసు ఇన్‌స్పెక్టరుకు ముక్కు పోవునంతటి యవస్థ సంప్రాప్తమయ్యెను.

సిటీ మేజస్ట్రేటు ఉత్తరువు ననుసరించి అతని సివిల్ కర్మలను పరిశీలనలో నుంచదలచుచుండిరి. సాధారణంగా నిన్న అతడు కోర్టులో సబ్ ఇన్‌స్పెక్టరుపైకి ఎగిరి గంతు వేసి అతని ముక్కు కొరికివేయ ప్రయత్నించెను. ఇరువురు పోలీసులు ముందుకు వెళ్లి అతని ఉద్దేశ్యము నెరవేరకుండచేసిరి. వారినిగూడ అతడు కరచెనుగాని, వారు స్వల్పగాయములతో తప్పించుకొనిరి.

శ్రీ సి. రాజగోపాలాచారిగారు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:

శ్రీ సి. రాజగోపాలాచారి గారు నేడు గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెస్ లో మద్రాసు బయలుదేరి వెళ్లిరి. అచ్చటినుండి వారు సింహళము వెళ్ళెదరు. ఈ మధ్యాంతరమున ఆచారిగారు సింహళములో నుండవలసియున్నది. అ. ప్రె.

కొహిమా దిమాపూర్ రస్తాన గొప్ప ఫిరంగి యుద్ధం

సిల్చార్ బిషన్‌పూరు రోడ్డున శత్రు ప్రతిఘటన

అండమాన్ దీవులపై మిత్రవిమానదాడులు

సింహళం, ఏప్రిలు 18:— కొహిమా - దిమాపూరు రోడ్డున, అనగా ఇండియా సరిహద్దులకు ఇవతల 4 మైళ్లల్లో తీవ్రపోరాటం జరుగుతోంది. శత్రుసేనలు ఈరోడ్డున కొన్నిచోట్ల అడ్డు వేసినయి. కొన్ని కొండల నాక్రమించినయి. రెండు పెద్ద మిత్రసేనలను వెడపరుచినయి.

మిత్రసేనలవిభజనకు కారకమైన ఈనిరోధాలను నిర్మూలించటానికి మిత్రసేనలు ప్రచండంగా ఫిరంగుల కాల్చివనని కంట్లారా చూసినవా డొకడు వర్ణిస్తున్నాడు. లమ్యెకి 700 గజాలదూరాననే నిలచి మిత్రసైనికులు ఫిరంగులు కాల్చారు. శత్రువులు తిరిగి కాల్చారుగాని దానికి మన సేనలు బాగా సమాధాను చెప్పినయి. శత్రుసేనలు అగ్నిజ్వాలలకు చెదచి తెరువుగానవ తిరగుచున్నారు. అగ్నేయ ఆసియా కమాండుప్రకటన తెలుపుతోంది.

కోహిమాప్రాంత పోరాటం

కొహిమాపై శత్రువత్తిడి హెచ్చింది. కొహిమా - దిమాపూరురోడ్డున అడివరకు శత్రువు కొన్ని కొండలు పట్టుకున్నాడు. వాణ్ణి జెల్లగొట్టి మనం వాటినిపట్టుకున్నాం. మళ్లీ మనను తరుముదామని వాడు సాగించిన ఆట, గానించిన తిరుగుదాడులు ఫలించలేదు. ఇహ కొహిమారంగంలో అంతగా చెప్పదగిన మార్పేమీలేదు.

బిషన్‌పూరు-సిల్చార్ రోడ్డున పోరాటం

సిల్చార్-బిషన్‌పూరురోడ్డున శత్రువు ఒక కొండనెక్కి కూర్చున్నాడు. మన సేనలు వారిపై దండెత్తివెళ్లి కొండమీంచి కదపకలిగారు. వాడు తిరిగి దెబ్బతీశాడు. ప్రస్తుతం ఇక్కడపోరు జరుగుతూనేవుంది.

ఇంఫాల్ కథ

ఇంఫాల్ మైదానానికి ఈశాన్యంగా కొన్నిరోజులు పోరి మనసేనలు కొంత ముందడుగు వేసినయి. అక్కడ శత్రువు ఎదురువచ్చాడు. కాని వానికి తగినరీతిని సమాధానం చెప్పి మనం తగినట్లుగానే అభివృద్ధి చూపిస్తున్నాం. టిడ్డిం-టామూరోడ్డు దాపున నిన్న మామూలుగస్తీ చర్యలు సాగినయి. టామూరంగంలో మొన్న ఒక గుర్ఖాదళం శత్రువుపైపడి బలే నష్టాలు కలిగించింది.

ఇంఫాల్‌కు ఈశాన్యాన నన్నిగం అనే కొండ వుంది. అది శత్రువుకు బలమైన స్థానం. దానిపై మనం దెబ్బతీశాం. 400 మంది శత్రువులు మరణించారు. ఆర్డరు జైదీలుగ పట్టుపడ్డారు. మణిపూరులోకి శత్రువు చొచ్చుకురావటానికి ఎంతో అంగబలాన్ని కోల్పోతున్నాడు. అరువారాలు పోరు సాగించాక వాని స్థితి ఈ విధంగా వుంది. కొహిమా - దిమాపూరురోడ్డున సూనా ఒకచోట శత్రువును 8 మైళ్లు తిరిగి మాడకుండా తరిమికొట్టేశాం. ఇంఫాల్, కొహిమా మధ్యలైపుకు తోసుకు రావటముంటే తోసుకువచ్చారుగాని కాలూనకోవటం అంత తేలిక అనుకున్నాడు గాబోలు. అనుగడుక్కవాని తీట కనుక్కొనేట్టు తోట్లు దేట్లు మనం దంచుతూనే వున్నాం.

చూసినవా చేమంటాడు?

ఇంఫాల్‌కు ఈశాన్యాన జరిగిన పోరాటంలో పదాతిదళానికి, టాంకులుకూడా బాగా తోడ్పడిన వని ఇండియన్ ఆర్మీ అజ్ఞర్వరు చెబుతున్నాడు. ఒక చోట మన టాంకులు వెయ్యి అడుగుల ఎత్తుకు ఎక్కినయి. అక్కడనుంచి శత్రువుపై ఫిరంగులు పేల్చినయి అదేరీతిగా ఒకమైలు కొండపైకి పోవటానికి వుదయం 10½ గంటలకు బయలుదేరినయి. మొదటి దెబ్బ తీశాక కొంత పోయినకొద్దీ ఇక అడుగడుక్కీ గండమే. కంచరగాడిదలు పోవటానికి దారి కనిపించలేదంటే రోడ్లు వున్నాయా అని అడిగే మూర్ఖుడు ఎవడుంటాడు. ఇల్లా మూడు గంటలు పోరు భీకరంగానే సాగినది.

శత్రువు తుణుకుణానికి నిప్పులవర్షం కురిపించాడు. మరోగంట పోయాక ఎల్లాయి లేనేం శత్రుగతమైన కొన్ని శత్రుస్థానాలు పట్టుకున్నాం. యుద్ధంలో మధ్యన మన వుద్యోగి అవధ్యుడై పోయాడు.

2వ పేజీచూడుడు

చిన్నచూపును భారతజాతి సహించదు

'మన భారతసామ్రాజ్యం' అనే గ్రంథం అవమానకరమగు ప్రచురణ

ఫెన్నరు బ్రాక్వే నిశిత విమర్శ

లండను, ఏప్రిల్ 18:

"మన భారతసామ్రాజ్యం" అనే చిన్న పుస్తకాన్ని బ్రిటిషుప్రభుత్వం బ్రిటిషు సైనికులకు పంచిపెడుతున్నది. స్వతంత్ర కార్మికపక్ష రాజకీయశాఖ కార్యదర్శి ఫెన్నర్ బ్రాక్వే ఆదివారంనాడు ఈపన్యసిస్తూ ఈ చిన్న కరపత్రాన్ని విమర్శించడంకూడా జరిగింది. కరపత్రములో వున్న విషయాలు చాలా పాతవనీ, దీని ప్రచురణకు బాధ్యులు ప్రభుత్వంవారే కాబట్టి, ఇందులోని అంశాలను ప్రభుత్వంవారే పునఃపరిశీలన చేసుకుంటున్నారనీ కూడా తెలుస్తున్నది

ఈ కరపత్రాన్ని గురించి పార్లమెంటులో ప్రభుత్వాన్ని ప్రశ్నలు వేయవచ్చునుందని బ్రాక్వే సోమవారంనాడు రాయిటర్ విలేఖరికి తెలియజేశాడు. భారతప్రజల ఉత్తమ లక్షణాలపట్ల కరపత్రం ప్రతికూల భావాలను వేటినీ ప్రకటించలేదని బ్రిటిషు యుద్ధకార్యాలయం తెలియజేసింది. భారతీయ సైనికుడి గొప్పతనాన్ని ఈకరపత్రం పొగడకపోలేదనీ, ఏదో సైనికనివాసాలైన బ్యారెక్స్‌లో పనిచేసే బంట్రోతులతోను, ఇతర అలగామూకతోనూ మాత్రమే భారతసైనికుణ్ణి పోల్చి చెప్పడం జరిగిందనీ ఫెన్నర్ బ్రాక్వే సమాధానం చెబుతున్నాడు.

"తిమజాతిని ఏమాత్రం చిన్నచూపు చూసినట్లయితే భారతీయులు సహించరు. ఇంత అవమానకరమైన అంశాలతో కూడుకున్న కరపత్రం ప్రచారంలోకి రాకుండా చూడవలసిన బాధ్యత ఇండియామంత్రి అమెరీపైనా, సర్ జేమ్స్ గ్రిగ్‌పైన వున్నది;" అని ఫెన్నర్ బ్రాక్వే అంటున్నాడు.

1938 లో ప్రకటితమైన ప్రతిపై ఆధారపడి తాను వ్యాఖ్యానిస్తున్నాననీ, ఆ ప్రతే ఈ సంవత్సరం ఇండియాలో ఒక బ్రిటిషు ఆఫీసరకు ఇవ్వబడిందనీ కూడా బ్రాక్వే తెలుపుకున్నాడు. దీన్ని ఇండియాప్రభుత్వమే ప్రచురించింది. ఇండియాప్రభుత్వమంటే తన ఉద్దేశంలో ఇండియా కార్యాలయమే కూడా బ్రాక్వే అభిప్రాయపడుతున్నాడు. అందుచేతనే దీన్ని ప్రచారం నుంచి ఉపసంహరించడం అవసరమని ఫెన్నర్ బ్రాక్వే వాదన.

విదేశీయ రాయబారులపై నిర్బంధాలు

సంచారాల నిషేధం లేఖల తనిఖీ

లండను, ఏప్రిల్ 17:

ఈ దినం అర్ధరాత్రినుండి విదేశీయ రాయబార ఉద్యోగులుగాని, వారిసిబ్బందిగాని బ్రిటనుదాటని పోవటానికి వీల్లేకుండా నిషేధం విధింపబడెను. ఆ రాయబారులు పత్రాలు లేఖలుకూడా పరిశీలించబడునని బ్రిటిషు విదేశాంగ కార్యాలయ ప్రకటన తెలుపుచున్నది రెండోరంగమునకై యిదికూడా ముందుజాగ్రత్త చర్య అయి యుండవచ్చునని ఎంచబడుచున్నది.

ఈ నిషేధ నియమాలు అమెరికా, రష్యా, బ్రిటిషు అధినివేశాల రాయబారులపై (జర్మాండు రాయబారులు మినహాయించి) వర్తింపదని తెలుస్తున్నది.

తటస్థరాజ్యాల నిరసన

లండను, ఏప్రిల్ 18:

తమ రాయబారుల స్వేచ్ఛను అరికట్టిన బ్రిటిషుప్రభుత్వపు ఉత్తరువు పట్ల తటస్థ ప్రభుత్వాలు తమ నిరసనను తెలియజేసెను.

ఇస్తాన్‌బుల్, ఏప్రిల్ 18:

సోవియట్ రష్యాతో రాజీపడదామని రుమేనియారాజు మైకేల్ అంటోనెస్కు పట్టుపట్టెనని తెలియవచ్చింది.

నేటివారి ఆదాయపన్ను

ఆదాయపన్ను పరిమితి పెంపు

న్యూఢిల్లీ, ఏప్రిలు 18:

ఆదాయపన్ను పరిమితి 1944 సంవత్సరానికి 2000 రూపాయలకు పెంచబడినది. ఆదాయపన్ను పరిమితి 1943 సంవత్సరానికి 1500 రూపాయలుగా వుండెనని ఆర్థికశాఖ ప్రకటించెను. ఆదాయపన్ను పరిమితి పెంపుకు సంబంధించిన బిల్లు ఈ సమావేశములో ప్రవేశపెట్టబడగలదని ఆశించుచున్నారు.



వరుడు కావలెను

గౌరవ కుటుంబమునకు చెంది, గృహ నిర్వహణమునందు తరిఫీదు పొంది, 18 సం॥ల యీడుకలిగి రూపవతియైన తెలుగుశెట్టి బలిజకులమునకు చెందిన (బళ్లారి) బాలికకు, మర్యాదస్తుడు, విద్యావంతుడు, సంపన్నుడైన యుక్త వయస్కుడగు వరుడు కావలెను.

బాక్సు. నెంబరు 477
C/o Andhra Patrika, Madras.

నోటీసు

కడపజిల్లా కమలాపురం తాలూకా

పాలగిరి గ్రామంలో వుండే ముచ్చుకుంట్ల వోబుల్ రెడ్డి భార్య వేమక్క షుమారు 1 నెల క్రిందట తన తాలూకు యావదాస్తిని కుమారుడగు సీనా కు న్నూ, కుమార్తెయగు నా చెల్లెలు వోబుళమ్మకున్నూ దాన దస్తావేజులు వ్రాయించి రిజిష్టరు చేయించివున్నది. ఆమె జ్వరంతో ఇప్పుడు దుర్బలస్థితిలో వున్నది. సదరు పాలగిరి గ్రామంలో ఆమె బంధువర్గమువారు వారికి కావలసినవారు పై వేమక్క తమకు యెలాటి ఇవ్వలేదనే కోపముతో సదరు వేమక్కలోగా వ్రాయించిన లిఖిత మూలకమైన ఏర్పాట్లు వున్నవని రూమరు వెలువడినది. గనుక సదరు వేమక్క వ్రాయించిన యెలాటి కాగితములువుండిన వ్రాయించుకున్నవారలు నేటినుండి 15 దినములకు లోపల ఆమె సమక్షం హాజరుపర్చి రుజువు పర్చుకొని ధేర్వదు లాభమును పొందవలసినది అట్లు చేయనంతట వాయిదా తీసిన తర్వాత గానీ ఆమె జీవితానంతరము గాని ఆమె వ్రాయించినదని చెప్పె యెలాటి లిఖితములు కల్పితములుగా భావింపబడునని యీ ప్రకటన చేయబడినది.

ముచ్చుగుంట్ల సుబ్బిరెడ్డి వ్రాలు,
కడపజిల్లా కమలాపురం తాలూకా
పాలగిరి గ్రామం, ది 7-4-44.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

చింతపండు సరఫరా

ఎం. & ఎస్. ఎం. రైల్వే గ్రెయిన్ షాపులకు 1944 సం॥ మే నుండి జూలై నెలవరకు చింతపండును సరఫరా చేయుటకు యీదిగువ సంతకము చేసినవారిచే నీలు చేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

2. మొత్తము అవసరమైనసరకు దాదాపు 860 టన్నులు. ఆ మొత్తమును మూడుమాసములలోను నెలకు దాదాపు 90,000 పౌండ్లు వంతున సప్లయి చేయవలెను. (ఒక్క పౌండు అనగా 3½ పౌనలు)

3. చింతపండు కొత్తపండు, బాగా ఎండినది, సుభ్రంగా వుండినది, గింజలులేనిది, తుట్టెలులేనిదిగా వుండవలెను. కొలేపమ్లు యీ మూడుమాసములకు ఒకే ధరగా, దగ్గరవున్న రైల్వే స్టేషన్ డిపో ఎస్.ఐ.ఆర్.కు (రాయపురం, బెజవాడ లేక బళ్లారి), 3½ పౌనులుగల ఒక్క యూనిట్టుకు విక్రయపుపన్ను చేర్చి, తెలియపరచవలెను.

4. సరఫరా చేయనెంచిన చింతపండు మచ్చుకుగాను, ఒక పౌనుకు తక్కువ కాకుండా, యీ దినువ సంతకము చేసినవారికి, టెండర్లు ముగించులోపుగా పంపించవలెను. టెండర్లు 1944 సం॥ మే 1 వ తేదీన ముగింపబడును.

5. వాపసు యివ్వబడు రూ. 250/- ల ధరావతు మొత్తమును, పేమాస్టరు, అండ్ కాషియరు, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే, పార్కుటౌను, మద్రాసుకద్ద చెల్లించి వారిచ్చిన ఆఫీసుచలానాను ప్రతి టెండరుతోను జతపర్చవలెను.

6. టెండర్లు మే 2 వ తేదీన తెరవబడును. జయముపొందిన టెండరుదారు, కాంట్రాక్టును సక్రమముగా నెరవేర్చుగలందులకుగాను రూ. 2,000 లు ధరావతుగా చెల్లించవలసియుండును.

7. తక్కువ టెండరుగాని లేక ఏ టెండరునుగాని, అంగీకరించుటకు యీ దినువ సంతకము దారుడు బద్ధుడు కానేరడు.

పార్కుటౌను, మద్రాసు 17-4-1944 — Food Controller, ఎం & ఎస్ ఎం రైల్వే.

డైమండ్ అద్దరిలి రంగులు

మీ యింటివద్దనే గుడ్డలు 11 రంగులు పరిచయంలో అక్షరం వేయోవచ్చును ప్రతిచోట దొరుకును

అన్ని పట్టణాల్లో యేజంట్లు కావాలి.

Diamond Soap Co., Bombay 4

ఘనసారచందిని

ఎడుపు, పనిమి, తెలుపుగల శగలు, మూత్రపు మంట, స్త్రీల కుసుమవ్యాధులకు వజ్రాయుధం. అనుపానమునను చందిని ఆత్తరు సహా కొట్టుడు. 2-1-0. పోస్టేజి డు. 0-3-9.

పి. శి. ఏ. జాదు తంసానీ.
ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.
మదరాసు బ్రాంచు:—7, పేరుమొదలియారి, జార్జిటౌన్, పెద్దమెట్టు [illegible]

గంటల పంచాంగం

తారణ సం॥ చైత్ర బ॥ ద్వాదశి
1944 సం॥ ఏప్రిల్ 20 గురువారం

సూ॥ద్వా ప 9-45 పూ॥భా ప 1-43 వర్జ్యం రా 10 45 మొ 12-15 కు.

బ॥ త్రయో॥ ఏప్రిల్ 21 శుక్రవారం సం॥ త్ర ఉ 7-24 సు తె 5-8 ఉ॥భా మ 12-13 వర్జ్యం రా 11-30 మొ 1-0. కు

ఆంధ్రపత్రిక

తారణ సం॥ చైత్ర బ॥ ద్వాదశి
గురువారము

గవర్నరుల రాజ్యము

ఈ దేశమునందలి కాంగ్రెసు రాష్ట్రములలో ప్రజాప్రభుత్వ రాజ్యాంగమును మరియొక వత్సరకాలము రద్దు చేయుటకు గవర్నరుల కధికార మొసగుచు ప్రతిపాదింపబడిన 'ఆర్డరు' లను పార్లమెంటు సభలు రెండును గూడ ఆమోదించినవి. ఈ విషయమున, పార్లమెంటు సభలు మరియొకవిధముగ వ్యవహరించునని యెవరును తలంచియుండరు. ఆంగ్లదేశమున పేరునకు ప్రజాపరిపాలన యున్నను, పార్లమెంటు సభలు, చర్చిలు ఎమెరీ వర్గముల చేతులలో నెటులకీలుబొమ్మలుగ నున్నవో యెల్లరెరింగినదే. ఏ రుభయులు దలపెట్టినయెడల మరియొకవత్సరమునకేగాక, మరి యెన్నివత్సరముల వరకైన నీ రాజ్యాంగమును రద్దుపరపించగలరు.

కాని, ప్రభులసభయందును, కామన్సు సందును గూడ, ప్రజాప్రాతినిధ్యపరిపాలనా సిద్ధాంతము లన్నిటికిని సంరక్షణ కర్తల మని ప్రపంచమున చాటుకొనుచుండు రాజకీయపక్షనాయకు లెవరును గూడ ప్రజారాజ్యాంగమును రద్దుపరచుని ప్రతిపాదనలను ప్రతిఘటింపకుండుటయే గాక, ఏ విధ మగు చర్చ గూడ లేకయే ఆమోదించుట ఆశ్చర్యము కల్గింపకమానదు. ప్రభువుల సభలో అన్నిపక్షములవారును తమలో తాము కూడబలుకుకొని ప్రతిపాదన నెవరును ప్రతిఘటింపరాదని ఏర్పాటు చేసుకొనిరట. కామన్సు సభయందు, ఒకరిద్దరు సభ్యులు ఏమెరీ ప్రసంగమును విమర్శింపనెత్నించినను, ప్రముఖు లగు సభ్యు లెవరును నోరైన విప్పియుండలేదు. బహుశా, కామన్సు సభయందలి వివిధ పక్షముల నాయకులు గూడ అట్టి యొడంబడికనే కుదుర్చుకొనియుండవలెను. ప్రపంచమున ప్రజాపరిపాలనాసిద్ధాంతముల రక్షణకు ఈ మహాసంగ్రామమును సాగించుచుంటి మని ప్రకటించు బ్రిటిషు నాయకులు తమ అధికారముక్రింద నున్న ప్రజలకు ప్రజాపరిపాలనా సూత్రముల సమలు జపపు విషయము వచ్చినపుడు అవలంబించు వైఖరి యిది.

అయినను ఎమెరీమంత్రి కారాగారబద్ధులై యున్న భారతజాతీయ నాయకులపై తా నిదివరకు గావించిన ఆరోపణల పరల ఏర్పరుపెట్టకుండ ఈ దురవకాశమును, విడువలేదు. 1942 సంవత్సరపు అల్లరులకు కాంగ్రెసు నాయకులే కారణ మని ఎమెరీగా రిదివరకు గావించిన ఆరోపణ ఎన్నిదో సారులు ఖండింపబడెను. తాము తలపెట్టినది శాంతియుత మగు కార్యక్రమమేగాని, దౌర్జన్యపూరిత మగు చర్యలు కంటెట్టి స్థానమును లేదని కాంగ్రెసు నాయకులు బహిరంగముగ ప్రకటించిరి. ప్రభుత్వమువారి సందర్భమున ప్రకటించిన కరపత్రమును చూచిన వారెవరును గూడ, కాంగ్రెసునకును 1942 సం॥పు అల్లరులకును సంబంధము గలదని నుడువజాలరని సర్ సప్రూవంటి నిష్పాక్షిక, న్యాయవేత్తయే దలిపియుండెను. ఆగస్టు అల్లరులకు సంబంధించిన కేసుల విచారించిన అనేక న్యాయస్థానములు గూడ, కాంగ్రెసుతో నీచర్యలకెట్టి సంబంధము ఋజువుగా లేదని న్యాయనిర్ణయముల నొసగియుండెను. అటుపిమ్మట నైనను ఎమెరీగా రెట్టి యారోపణల విరమించక సభావేదికల దుర్వినియోగపరచు చుండుట నే మనవలెనో దెలియకున్నది.

కాంగ్రెసు మంత్రులు ప్రజాసూత్ర విరుద్ధ మగు కాంగ్రెసు "నిరంకుశ నాయకత్వ"పు ఉత్తరువుల శిరసావహించి రాజీనామాల నొసగిరే గాని, ప్రజాభిప్రాయమును పురస్కరించుకొని గాదని అమెరీగారు కాంగ్రెసు మంత్రుల విమర్శించిరి. అదియే నిజ మగునో, ఎమెరీగారు, శాసనసభల రాజ్యాంగము రద్దు చేయవలసిన పనియేమి? వెంటనే తిరిగి ఎన్నికల జరిపి, ప్రజాభిప్రాయమును గనుగొని యుండవచ్చును గదా! కాంగ్రెసు నిరంకుశముగ వ్యవహరించెనో, ప్రజాభీష్టమును సాధింపబూనెనో తెలియుటకు అత్యంత సులభమగు నాపద్ధతిని అవలంబించుటకు బ్రిటిషు ప్రభుత్వ మేల భయపడవలెను. అపుడేదో జరిగినది. ఇపుడైన రాజ్యాంగమును పునరుద్ధరింపచేసి, ఎన్నికల జరుపుటకు అమెరీగా రెందుకు జంకవలెను? మరియొక వత్సరముపాటు రాజ్యాంగమును రద్దుచేసి గవర్నరుల రాజ్యమును సాగించుటకు పార్లమెంటులో ఇన్ని పాట్లెందుకు పడవలెను. కేంద్రమున జాతీయప్రభుత్వమును నిరాకరించి, నిరంకుశ పరిపాలనను సాగింపబూనుటవలన, ఇదివరకే దేశమునం దంతను నిస్పృహ వ్యాపించినది. అత్యధిక సంఖ్యాకములగు రాష్ట్రములందు దిపుడు మరియొక వత్సరము ప్రజాపరిపాలనను రద్దుచేయుట వలన బ్రిటిషు ప్రభుత్వము ఆంగ్ల భారత సంబంధముల నవరించు నవకాశమును తొలగించి మరింత కిష్ట మొనర్చినది.

ఇండియాలో ద. ఆఫ్రికా బంగారు అమ్మకం

ప్రతికూలపక్ష విమర్శ

కేపుటౌన్, ఏప్రిల్ 17:

భారతదేశంలో బ్యాంకు ఆఫ్ ఇంగ్లాండు వారు దక్షిణాఫ్రికా బంగారు అమ్మకంవల్ల పొందే లాభాన్నంతా దక్షిణాఫ్రికాప్రభుత్వ బొక్కసములకె రావలెనని సేమనలిస్టుపార్టీ సభ్యుడైన ఎ. జె. వర్తుగారు దక్షిణాఫ్రికాశాసనసభలో వాదించెను. యునైటెడు పార్టీ సభ్యుడైన జె. డబ్ల్యు. ముషేటుగారు బ్యాంకు ఆఫ్ ఇంగ్లాండుతో చేసికొన్న ఒడంబడిక రద్దు చేయుచేనిరి.

దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి భారతదేశ దినుసులు అవసరమునకు సరిపోవునంత పరకు బంగారు అమ్మకంలో లాభంఇస్తామని బ్రిటిషుప్రభుత్వం ఒప్పుకొన్నట్లున, అంతకు మించినట్లయితే రూపాయిధర పెక్కువగా నేకరించినట్లవునని, ప్రభుత్వము తరపున హోం మంత్రిగారు బదులు చెప్పిరి ప్రతిపక్షపక్షం వారి సవరణ ఓడిపోయెను. (రాయిటర్)

బొంబాయి ప్రేలుడు

మరికొన్ని శవములు దొరికినవి

వదంతులు వ్యాపింపజేసినందుకు శిక్ష

బొంబాయి, ఏప్రిల్ 18:

విక్టోరియా టర్మినస్ స్టేషను నుండి బొంబాయి పరిసరములకు వెళ్లు రైలుమార్గమున రాకపోకలు కొంతవరకు ప్రారంభమైనవి. నేడు కొద్దిగా రైళ్లు నడుచున్నవి.

ప్రేలుడువల్ల నష్టపడిన కొన్ని ప్రాంతములలో నేడు పరిపాటలు యథాప్రకారంగా జరుగుచున్నవి. కొన్ని వీధులలో పోలీసుకాపలా తొలగింపబడినది.

నిన్న ఎర్వాడా చెరసాలనుండి విడుదలయైన మేయరు శాగిన్‌దాను మాస్టరుగారు మునిసిపల్ కమిషనరను భట్‌గారితోను, ఆరోగ్య శాఖాధికారియగు దాస్‌గుప్తాగారితోను కలిసి నగరమునందలి సహాయ కేంద్రములను వీక్షించిరి. స్త్రీలకు ప్రత్యేకముగా నొక సహాయకేంద్రమును ప్రారంభించిరి.

ఒకచోట కాలిపోయిన కొన్ని శవములు కనబడెను. పడిపోయిన భవనముల క్రింద మరికొన్ని కళేబరములు కనబడెను.

వదంతులు వ్యాపింప జేసినందుకు శిక్ష

ప్రజలకు భయముగొల్పు వదంతులను వ్యాపింపజేసిన నేరమునకుగాను నేడు చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు ఒక నార్వేజీయ ఇంజనీరుకు 1 సం॥ కఠినశిక్ష విధించెను.

ఓక మానవ ఇంజనీరను భాస్కుక్ భార్యాడారు మంటలకు చల్లార్చుచున్న ఒక పైఅధికారివద్దకు వెళ్లి తనులబకుచున్న యింటి ప్రక్కయింట్లో ప్రేలుడు సామగ్రి యున్నదని చెప్పెను. ఈవార్త ఆ ప్రాంతమున మంటలను చల్లార్చుచున్న అనేకులకు ఆందోళన కలిగించిన దనుట చేత ఇంజనీరును అరెస్టుచేసి సివిల్ అధికారుల కొప్పజెప్పిరి.

ముద్దాయి యిట్టి వదంతులను విని అవి నిజమో కావో తెలిసికొనుట కాప్రదేశమునకు వెళ్ళెనని ప్రతివాదులు వాదించిరి.

మేజస్ట్రేటు ముద్దాయివాదమును నిరాకరించి, అతనికి ఒకసంవత్సరము కఠినశిక్ష విధించెను. మరే నగరమునకును తటస్థించియుండనంతటి విపత్తు బొంబాయి నగరమునకు తటస్థించియుండెననియు, పౌరులు నిరుత్సాహము నొందకుండానుండిరనియు, అట్టిసమయమున వదంతులను వ్యాపింపజేయువారిని కనికరింపదగదనియు మేజస్ట్రేటు చెప్పెను. (ఆ. ప్రె.)

రాజకీయబందీల కుటుంబములకు సహాయము

లక్నో, ఏప్రిలు 17:

సం॥ రా॥ రాజకీయ బందీల సహాయ సంఘసభ నేడు జరిగెను. కుటుంబ సంరక్షణాధార మంతయు తా మొక్కరే నిర్వహించుచు యిటీవల ప్రారంభింపబడిన ఉద్యమములో ప్రాణములు గోల్పోయిన వారి కుటుంబములకును, డిటెన్యూలయొక్కయు, రాజకీయఖైదీలయొక్కయు కుటుంబములకును సహాయము చేయవలెనని సభవారు నిర్ణయించిరి. చెరసాలలనుండి విడుదల యైనవారిలో తగినవారికి మూడు మాసములు మాత్రము సహాయము చేయవలెనని సభవారు నిర్ణయించిరి.

ద్రవ్యము వసూలు చేయుటకై యింతవరకు లక్నో, అలహాబాదు, కాశీ, కాన్పూరు, గోరఖ్‌పూరు, బులందషహర్, ఫైజాబాదు, ఝాన్సీ, గోండా, బల్రాంపూరు, మీరటులలో కమిటీ లేర్పరుపబడినవి. ఈ కమిటీల కార్యదర్శులసభ మేమాసం మధ్యలో జరుగునని తెలియుచున్నది. సహాయము పొందదగినవారి పట్టికను తయారుచేసి, రాష్ట్రీయకమిటీకి పంపవలసినదిగా ఈ కమిటీలవారు కోరబడిరి.

ఇదివరకు వాగ్దానాల్మీ సంఘ సభ్యులను, అల్మోరా చెరసాలనుండి యిటీవలనే విడుదలయైన శ్రీమతి సరళాదేవి కన్య రాజకీయబందీల సహాయసంఘ సమాజేశకర్తయగు ఫిరోజ్ గాంధిగారిని కలసికొని అల్మోరా చెరసాలలోని రాజకీయ ఖైదీలస్థితిని తెలియజేసెను ఈ బందీలకు సాధ్యమైన సహాయమంతయు గావింపబడునని ఫిరోజ్ గాంధిగారు వాగ్దానము గావించిరి.

రాజకీయబందీల కుటుంబముల కష్టములను తగ్గించుటకు తాను పూనుకొనునని శ్రీమతి సరళాదేవి కన్యయగు పైడ్ ప్రైసవారితో చెప్పెగ. (యూ. ప్రె.)

డిటెన్యూ విడుదల

నంద్యాల, ఏప్రిలు 19:

అలవకొండ వెంకటసుబ్బయ్యగారు, నంద్యాల కాంగ్రెసు కార్యదర్శి, పెరోలుపై విడుదలయైయున్నవారు ఎట్టి షరతులు లేక విడుదల చేయబడిరి.

కామన్సు సభలో చర్చ

1 వ పేజీ తరువాయి

స్వపరిపాలనవిషయంలో కొన్ని సంప్రదాయాలను ఏర్పాటు చేసుకోడానికి, అవి భవిష్యత్తు గడించడానికి ఇతర రాష్ట్రాలకు అవకాశాలు లేకపోయినందుకు విచారపడుతున్నాను. ఇందుకు బ్రిటిషుప్రభుత్వం గాని, కేంద్రప్రభుత్వం గాని, బాధ్యులని చెప్పడానికి వీల్లేదు. కాంగ్రెసు హైకమాండ్ ఆదేశం ప్రకారం తాము ఆయా రాష్ట్రాలలో శాసనసభలద్వారా పరిపాలన అంతంకావడానికి రాజకీయ ప్రతిష్టంభనగాని, మంత్రివర్గాలకు గవర్నర్లకు మధ్య ఏర్పడిన చిక్కుగాని లేదు. కాంగ్రెస్ హైకమాండ్ ఉత్తర్వు ప్రకారం రాజీనామాలు ఇవ్వడానికి మంత్రులు ఇష్టపడలేదనికూడా వారు నమ్మదగిన సమాచారం వచ్చింది. అంచేత, కాంగ్రెస్ జరిపిన ఈచర్య ప్రజాస్వామ్యసూత్రాన్ని అనుసరించి జరిగిందని ఎవరూ అనడానికి వీల్లేదు. ఇంతేకాదు, ప్రజాస్వామ్య విధానాన్ని అనుసరించి నడుస్తున్న రాష్ట్రీయప్రభుత్వాలపై కాంగ్రెస్ తన నియంతృత్వ అధికారాన్ని చెలాయించిందనికూడా స్పష్టంగా చెప్పవలసివస్తున్నది. మంత్రిపదవులనుంచి కాంగ్రెస్ విరమించేవరకు రాజకీయపరిస్థితిలో మార్పేమీలేదు. ప్రభుత్వంతో ఏగోవిధంగా రాజీచేసుకోవలసిందనీ, ఏకాభిప్రాయానికి రావలసిందనీ కోరుతూ తర్వాత మూడు సంవత్సరాలపాటు కాంగ్రెసుకు అనేక అవకాశాలు కల్గించబడినవి. ఇతర ప్రముఖ రాజకీయ పక్షాలతో రాజీచేసుకోడానికి కూడా అవకాశాలు ఇవ్వబడినవి. కాని, ఈ అవకాశాలను వేటినీ వినియోగించుకోలేదు. క్రిప్స్ ప్రతిపాదనలను ఆమోదించివున్నట్లయితే, వివిధరాష్ట్రాలలో వాటంతట అవే పార్లమెంటరీ ప్రభుత్వాలు ఏర్పడివుండేవి దురదృష్టవశాత్తు ఆ ఉదార ప్రతిపాదనలకు కాంగ్రెస్ ఆమోదించలేదు. ఆమోదించదలుచుకుంటే, ఆ ప్రతిపాదనలు ఇప్పటికీ వుండనే వున్నవి. బ్రిటిషు ప్రభుత్వంవారి లక్ష్యం ఆ ప్రతిపాదనలేనని కూడా ప్రధాని చర్చిల్ ఇదివరలో తెలియచేశాడు. భారతదేశం పట్ల బ్రిటిషు ప్రభుత్వంవారి విధానంలో ముఖ్యభాగం క్రిప్స్ ప్రతిపాదనలేనని వైస్రాయి కేంద్రశాసనసభలో ప్రసంగించి కూడా యెన్నోవారాలు కాలేదు. కాని, కాంగ్రెస్ నాయకుల వైఖరినిబట్టిచూస్తే, ఏవిధమైన కూర్పూ వారు ఇష్టపడుచున్నట్లు తోచదు.

"జపాన్ సేనలు ఏక్షణంలోనైనా దండయాత్ర ప్రారంభించడానికి వీలుగావున్న సమయంలో అంటే 1942 ఆగస్టులో- ప్రమాదభరితమైన, విషాదభరితమైన అల్లరులు చెలరేగినవి. ఆ అల్లరులు పెచ్చుపెరిగివున్నట్లయితే, భారతదేశ భవిష్యత్తుకే పెద్ద ముప్పు ఏర్పడివుండేది. ఆ అల్లరులపట్ల అనుకూల భావాన్ని చూపేవారు..."

అమెరీ ఇలా ప్రసంగిస్తుండగా కార్మికసభ్యుడు కోప్ ఈవిధంగా అడ్డుపడ్డాడు.

"ఇంత ప్రధాన సమస్యనుగురించి చర్చించడానికి అవకాశాలను వేటినీ ఇవ్వకుండానే, అమెరీమంత్రి ఇలాంటి వివాదగ్రస్తమైనప్రకటనలు చేస్తున్నందుకు ఆక్షేపణలు తెలియజేస్తున్నాను

ప్రస్తుతం ఏ ప్రతిపాదనలు చర్చకు తన్చినవో వాటినిగురించి మాత్రమే చర్చించడం భావ్యమని పార్లమెంటు అధ్యక్షుడును సూచించాడు. "భారతదేశ పరిస్థితినంతటినీ గురించి మనం ఈరాత్రి ఇక్కడ చర్చించబోవడంలేదు.

భారతదేశ పరిస్థితిగురించి ఒకరోజు పూర్తిగా చర్చించాలని అమెరీ తెలియజేస్తే అతడు తెలివైన పద్ధతినే అనుసరిస్తున్నాడనుకుంటాను.

ఏ పరిస్థితిని అనుసరించి 93 వ సెక్షను కింద పరిపాలన సాగించవలసివచ్చిందో ఆపరిస్థితి మారిపోలేదనీ, ఆయా రాష్ట్రాలలో స్వపరిపాలనను ఏర్పాటుచేయడానికి ఓం ప్రథంలో ఏర్పడిన చిక్కులు వదలిపోలేదనీ ఆమెరీ తెలియజేశాడు. యింకా ఇలా కూడా అన్నాడు: ఏ రాష్ట్రంలోనైనా తగినంతగా శాసనసభ్యుల సహాయంచేకూరి, స్థిరమంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడానికి అవకాశం వున్నదని తోచగానే, ఆ రాష్ట్ర గవర్నర్ మంత్రివర్గం ఏర్పాటు చేయగల వేర్పాటులను ఆహ్వానించడం జరుగుతుంది. ఇందులో సర్వథా అవకాశం వుండనే వుంటుంది. గవర్నర్ పైపున్న రాజ్యాంగ విధులలో ఇదొకటి. ఐతే దురదృష్టవశాత్తు ఇట్టి అవకాశమే ఏర్పడలేదు"

ప్రభువులసభలో ఆమోదం

లండన్, ఏప్రిలు 13:

ఇండియా ప్రభుత్వ చట్టంలోని 93 వ సెక్షను కింద ఐరు రాష్ట్రాలలో గవర్నర్ల అధికారాలు మరొక సంవత్సరంపాటు సాగడానికి ఐరు తీర్మానాలను లార్డ్సు సభ ఏకవిధమైన చర్చా జరపకుండానే ఆమోదించింది.

ఇటలీ యుద్ధం

జర్మన్ తిరుగుదాడులు నిరోధింపబడ్డవి

లండను, ఏప్రిలు 18.

ఇటలీలో మిత్రకేంద్రమండలి బలేగిరియిట్టు వ్రాసెను: —

ఫీల్డు మార్షలు కేసరలింగారి సేనలు ఇటలీలో నిన్నను మిత్రమండలి రక్షణ శ్రేణులందు మూడుచోట్ల ఛేదించివచ్చుటకు ప్రయత్నించినవి. తీవ్రయుద్ధ ఫలితంగా విశేషనష్టంతో మూడు తిరుగుదాడులు నిరోధింపబడినవి.

ఆదివారంరాత్రి కనడా 8 వ సేనయున్న క్రెషియోప్రాంతాల జర్మనులు ముందుగ మోటారులు ఫిరంగులు ప్రేల్చి తరువాత టాంకులు మరఫిరంగులతో త్రోసుకొని వచ్చిరి. కనడాసైనికులు ఆర్డరు బైటీలనే గోల్పోయిరి. కాని శత్రువులకు చాల నష్టం కలిగించిరి.

5 వ సేన యున్న త్రిల్లివద్ద నిన్నను మిత్రసేనలు వశపరచుకొన్న అగ్రస్థానముపై జర్మను సేన దుమికెను. తీవ్రమయిన పంకులసమరం జరిగిన పిదప తరిమివేయబడిరి. కాని మిత్రసేనలకు నష్టం కలుగకపోలేదు.

మూడో దాడి

ఆంబియో అగ్రస్థానానికి పడమరవైపున జరిగెను. ఆ చటను కొంత నష్టంతో శత్రువు తరిమివేయబడెను. అదివరకు తరిమివేయబడిన ఒక అగ్రస్థానమును 5 వ సేన వశపరచుకొనెను. ఆదివారంనాడు 61 జర్మను బైటీలు పట్టువడిరి.

కాసినోలో నిన్న శాంతంగానుండెను. కాని జర్మను ఫిరంగులు పనిచేయుచునే యుండెను. గారిగ్లియానోవద్ద ఉభయత్ర ఫిరంగులు ప్రేలుచుండెను.

మింటార్నో ప్రాంతాల ఆదివారం రాత్రంతా జర్మనులు 15 నిముసాలకో మంటల గుండ్లుప్రేల్చి ఆకాశమంతా వెలుతురుచేసి, గస్తీదళములు జరుపుచుండిరి.

బెల్గ్రేడుపై విమానదాడులు

నిన్నను సోఫియా, బెల్గ్రేడులపై మిత్రవిమానాలు యెక్కువగపోయి దాడి చేసినవి. బెల్గ్రేడు చేరువ విమాన కర్మాగారాలను లక్ష్యంగా పెట్టుకొన్నవి.

రోమునగరం ఉత్తరభాగాన ఈశాన్య భాగాన రైల్వే స్థానాలపై బాంబులు వేసినవి. మొలినో, ఓర్టి, ఫానో, ఇమిసి పాపాలి రైల్వే స్టేషనులపై బాంబులు వేసినవి.

ఏడ్రియాటికు సముద్రం దాటిపోయి 17 తేదీ రాత్రి మిత్రవిమానాలు శత్రుసైనిక కేంద్రాలు, మోటారులపై బాంబులు వేసినవి. రోము ఉత్తరభాగాన దాడి చేసినవి. 26 శత్రువిమానాలు నాశనం చేయబడినవి. మనవి 10 పోయినవి. మొత్తం 1600 సార్లు విమానాలు ఎగిరినవి.

మాజీ ఇటలీ రాయబారి

బెర్న్, ఏప్రిల్ 18:

స్విట్జర్లాండులో ప్రస్తుతం స్థావరంగల మాజీ ఇటలీ లండను రాయబారి బాస్టియానీకి ముసోలినీప్రభుత్వం మరణదండన విధించింది. కుమారునితో కలిసి బాస్టియానీని ఏప్రిల్ 11 వ తేదీన ఈదేశానికి పచ్చాడు.

ముసోలినీ మిత్రమండలిపై యుద్ధం ప్రకటించినసమయంలో ఈయన లండనులో రాయబారిగా వుండెను. అంతకు పూర్వం వార్సా (పోలండు) లో రాయబారిగా వుండెను.

స్విస్ అధికారులు ఈమాజీ రాయబారిని, ఆయన కుమారుని అరెస్టు చేసినారు. తిరిగి ఇటలీకి వారిని సంపించే ఉద్దేశం ఇంతవరకు అధికారులకు వున్నట్లు తోచదు. వారికి స్విట్జర్లాండులో ఆశ్రయం ఇచ్చేసంగతి ఇంకా అధికారుల ఆలోచనలో వున్నది.

బ్రిటను దక్షిణ ఐర్లాండుల మధ్య నౌకాయాన నిషేధం

డబ్లిను, ఏప్రిలు 18:

దక్షిణ ఐర్లాండులోని రేవుస్థానమైన కార్కినుంచి బ్రిటనుకు ఛానెలు మీదుగా నౌకలు రాకూడదని ఈ రాత్రి ప్రకటితమైంది. డబ్లిను నుంచి బ్రిటనుకు నామమాత్రమైన నౌకాయానం మాత్రమే జరుగుతుంది.

లాహోరు ఎలెక్ట్రిక్ కంపెనీ సేవలో సమ్మె

లాహోరు, ఏప్రిల్ 17:

లాహోరు ఎలెక్ట్రిక్ సప్లయి కంపెనీ వారు పంజాబు ప్రభుత్వం వారిపైన లేవనెత్తిన దావాను హైకోర్టు ప్రత్యేక న్యాయమూర్తులు కొట్టివేసి, ఈ కేసులో ముఖ్యమైన న్యాయశాస్త్రాంశము లున్నందున ఫుల్ కోర్టుకు అపీలు చేయుటకు సర్టిఫికెట్టు నిచ్చారు.

జగ్గయ్యపేట బాంబు కేసు

ముగ్గురు ముద్దాయిలు నిర్దోషులని మదరాసు హైకోర్టువారి తీర్పు

చెన్నపురి, ఏప్రిల్ 18:

జగ్గయ్యపేట బాంబుకేసు క్రిమినల్ అప్పీళ్ల సందర్భంలో ముగ్గురు ముద్దాయిలు నిర్దోషులని న్యా॥ మాకెట్, న్యా॥ కృష్ణస్వామయ్యంగారు తీర్పునిచ్చారు.

డా॥ శోభనాద్రి మరి ఆర్గురు దేశనాళీ బాంబులు తయారుచేసి 1942 సెప్టెంబరు 20 వ తేదీన ఒక బాంబును జగ్గయ్యపేట డ్రామా హాలులో విసిరారని ప్రాసిక్యూషనకథ కృష్ణాజిల్లా స్పెషల్ మేజస్ట్రేటు కేసును విచారించి ముద్దాయిలకు 8 నెలలమొదలు ఏడేండ్ల వరకు వివిధవిధాల శిక్షించాడు. వారంతా హైకోర్టుకు అప్పీలుచేశారు.

న్యాయమూర్తులు తీర్పులిస్తూ 1, 2, 3, 4 ముద్దాయిలు నేరం చేశారని ఋజువైందని వాళ్ల శిక్షను ఖాయం చేశాడు. 5, 6, 9 ముద్దాయిలైన వి. శ్రీరామమూర్తి, పి. నాగభూషణం, ఎస్. కృష్ణమూర్తిగారల పై నేరం ఋజువు కాలేదని వదిలేశారు.

శ్రీ గోపిశెట్టి అప్పారావుకు రెండేండ్ల కఠినశిక్ష

మదరాసు, ఏప్రిలు 18:—

ఇతరుని పేరుతో పబ్లికు సర్వీసు కమిషనుచే పోలీసు డిప్యూటీ సూపర్నెంటు ఉద్యోగమునకు సెలెక్టను బడసిన శ్రీ గోపిశెట్టి అప్పారావుకు, దొంగసంతకం చేసినందుకును, మోసపునేరంచేసినందుకును రాజధాని ప్రధాన మేజస్ట్రేటు శ్రీ జి. వెంకటేశ్వరన్ గారు రెండేండ్ల కఠినశిక్ష విధించారు.

జైలునుండి విడుదల

మదరాసు, ఏప్రిల్ 19:

ఆలీపూర్ జైలునుండి విడుదలై, తిరువణ్ణామలై కాంగ్రెసువాదులు శ్రీ జి. వరదరాజులుగారు నే డిక్కడికి వచ్చిరి.

గత డిసెంబరులో చెన్నరాష్ట్రరాజకీయమహాసభ కధ్యక్షతవహించి నందుకని, వీరికి చెన్నపట్నంలో 4 మాసముల కఠినశిక్ష, రెండువారాల సాధారణశిక్ష విధింపబడినది.

క్రిమియాలో పోరాటము

మాస్కో, ఏప్రిలు 19:

క్రిమియాలో మిగిలిన అక్షసైనికులు తీవ్రముగా పోరాడుచున్నట్లు సోవియటు ప్రకటన తెలుపుచున్నది.

గొప్ప ఫిరంగియుద్ధం

1-వ పేజీ తరువాయి

ఉత్తరరంగ పోరాటం

ఉత్తర బర్మా మోగాంగ్‌లోయలోకి చైనాసేనలు ఇంకా ముందుకు చొచ్చుకుపోతున్నయి. వారాజపు శత్రువును మంచి ఆయుధపుష్టుల. ఇక్కడ మనం దెబ్బతీసి ముందంజవేశాం.

సోమ్రా కొండల్లో శత్రు ప్రాబల్యం

అస్సాం రెజిమెంటులో నాగకూకీ లూషాయి అస్సాం లెగలకు చెందినవారు వున్నారు. కొహిమారంగంలో ప్రీంకా శత్రువుతో పోరుతున్నారు. మార్చి 26, ఏప్రిల్ 2 తేదీల మధ్య సోమ్రాకొండల్లో వీరసంఖ్య తక్కువైనప్పుడు శత్రువున అసంఖ్యాకంగా వున్నప్పుడు 250 మందిని చంపి శత్రు సరంజామాను చేజిక్కించుకొన్నదీ తెలుపుతూ అస్సాం బర్మాసంగం నుంచి ఒక పరిశీలకు డిల్లా వ్రాస్తున్నాడు: నాతో 86 ఏండ్ల వయస్కుడైన ఒక గుర్ఖా చెప్పిన గాథ యిది. "కొహిమాకు తూర్పున జెస్సామీ అనే గ్రామం 60 మైళ్లలోవుంది. నేను జెస్సామీ చేరుకునేప్పటికి శత్రువు మావైపు శీఘ్రగమనాన వస్తున్నాడని తెలుసుకుని ఏకోణంగా రక్షణస్థానాల నేర

శిరోజముల అలంకరణము నకు దీనికన్న వేరేలేదు

ఫ్లోరి మెడికేటెడ్ హెయిర్ ఆయిల్ ఫ్లోరి లేబరేటరీవారిచే కనిపెట్ట బడిన ప్రక్రియ ననుసరించి శాస్త్ర యుక్తముగా తయారుచేయబడినది. అది యిప్పుడు వెంట్రుకల టానిక్కులలో శ్రేష్ఠమైనదిగా నున్నది. అది కేశములను శుభ్రపరచి బాగుగా పోషించును. కుదుళ్లను బలపరచి వెంట్రుకలు దట్టముగా పెరుగునట్లు చేయును.

ఫ్లోరి కోకోనట్ హెయిర్ ఆయిల్ గూడ వీలైన సైజు సీసాలలో దొరుకును.

ప్రతిచోట దొరకును.

FLORY LTD.,

P. O. Box No. 875, Bombay.

చెన్నరాజధానికి డిస్ట్రిబ్యూటర్లు — సౌత్ ఇండియా ఏజన్సీలు. 117. ఆర్మీనియన్ వీధి. మద్రాసు.

నెరసిన వెంట్రుకలు

పోగొట్టుకొనుడు

"లివలైన్ హైరాయిలు" (రిజిస్టర్డు)

వెంట్రుకలు యింతనెరసినా సరే, అక్షరాలాగరాగా నల్లగా మిసమిసలాడునట్లు చేయును. ఇది 10 సంవత్సరములకు పైగా డాక్టర్లచే వాడబడి సిఫార్సుచేయబడినది. రంగువేయడం మాని పెయ్యండి నేటికంటే లివలైన్ వాడడం ప్రారంభించండి. పెద్ద సీసా రు 3-4/-లు, చిన్నసీసా రు 2/- పూర్తిసీసాలు కొంటేపోస్టేజి ఉచితం.

ఏజంట్లు:—అప్పా అండ్ కో, 286, చైనాబజారురోడ్డు, మద్రాసు.

స్టాకిస్టులు:—సి. జె. సేత్, 2, బందర్ వీధి, మద్రాసు. న్యూ స్ట్రీట్, తిరుపతి

రు. 2,00,000 సంపాదించెను

అత్యద్భుత పరిశోధన

చిత్రమైన ఉంగరము

నహాన్ జిల్లా మేజస్ట్రేటు శ్రీ వై. డి పూరి గారిచే ఎక్కువగా కోనియాడబడినది

విచిత్రమైన మానసిక శక్తి ప్రభావమున ఈ ఉంగరము తయారు చేయబడినది. దీనివలన ఎక్కువ చిత్రమైన పనులు నెరవేరును. దీనిని ధరించినవారికి ఎంతటి దుస్సాధ్యమైన వస్తువైనను లభించును, వివిధ రకములరోగములు, అపాయముల బారినుండి కాపాడును. గ్రహదోష ముండదు. ఎంతటి కఠిన హృదయులైనను మీకు వశులగుదురు. కోర్టు వ్యవహారము, ప్రణయము, ధనార్జనమున్నగు కార్యములలో జయము చేకూరును. అది ఇది యననేల అంగరక్షకునివలె పనిచేయును, ఒకసారి వాడి దీని అద్భుత ప్రభావమును కన్నులార బరీదు రు 1-15-0, ప్యాకింగు, పోస్టేజి అణా 13 చూడుడు.

మూడు ఉంగరముల బరీదు రు 5/- 12 బరీదు రు 18/- మాత్రమే. గుణములేదని ఋజువుచేసిన డబ్బు వాపసుచేయబడును.

మా సవారి రిపోర్టులు

వెండి, ధాన్యము దరలను గురించి మేము క్రమముగా ప్రచురించుచుండు మా సవారి రిపోర్టుల సహాయమున పాటియాల సంస్థానములో నేటు శంభునాథ శ్రీ కృష్ణగారు రెండు లక్షల రూపాయలు సంపాదించిరి. బరీదు రు 101/- లాభములో నూటికి 10 పంతు యిచ్చెదమని వాగ్దానము చేసినవారికి బరీదు రు 16-4-0 మాత్రమే. 5(2-57)

EASTERN ARTS ACADEMY,
P. B. 233. LAHORE.

రిపర్టోరియల్ షీట్ (ఆంగ్లము)
వెల రు. 0-4-0.

సోలోమెయోపతి వైద్యశాస్త్రము
తెలుగున తేటతెల్లముగ వ్రాయబడినది.
వెల: రు. 1-0-0.

సూక్ష్మలర్ సూక్ష్మవైద్యము
1-వ భాగము పంద్రెండు లవణములతో అన్ని వ్యాధులకును చికిత్సచేయవచ్చును. వెల రు 1/-
రచయిత..మల్యాలశ్రీ మాధవరావుగారు. బి.ఏ..
మూర్ఛావస్మార సంబంధములగు వ్యాధులకు అద్భుతరమగు చికిత్స.

సోలోమెయోపతి మెడికల్ హాల్,
పిఠాపురము. (తూర్పుగోదావరి)

కుష్ఠు, బొల్లి వగైరా

కేశహుమచ్చలు, పెగ, సర్వాయిత్వగ్రంథులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, జి. రెడ్డి క్లినిక్. (ఈస్టు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

"లివరైన్"
పిల్లల కడుపులో బలవర్ధక

సహకారోద్యమం విస్తరిల్లి ప్రజల కష్టాలను తీర్చాలె

ఉద్యమం సజీవంగ ప్రబలుటకు స్వరాజ్యం రావలెను

బెజవాడలో శ్రీ గోపాలరెడ్డిగారి ప్రసంగం

[ఈనెల 15వ తేదిన బెజవాడలో జరిగిన విజయవాడ కో-ఆపరేటివు సెంట్రలు బ్యాంకు రజతోత్సవ మహాసభకు అధ్యక్షత వహించిన శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు తమ ఉపన్యాసమున సహకారోద్యమముపై తెల్పిన అభిప్రాయములు ఈ దినపత్రికటింపపడినవి. రజతోత్సవసభకుసంబంధించిన వివరాలు 17వ తేది పత్రికలో ప్రకటింప బడినవి.]

మన దేశంలో సహకారోద్యమం

సహకారోద్యమము దాదాపు నలుబది సంవత్సరములనుండియు దేశములో పని చేయుచున్నను, గడచిన యుద్ధము తరువాతనే దానికి వ్యాప్తి, బలమిచ్చి చేకూరెను. యుద్ధపు ఒత్తిడిచే నిద్రాణములైయున్న అనేక శక్తులు జాగృతమై నూతన చైతన్యమును పుట్టించుచు, మన రాష్ట్రములో కో-ఆపరేటివు సెంట్రల్ బ్యాంకులు, సంఘములు యుద్ధానంతరమే ఎక్కువగ ఏర్పడినవి. తిరిగ ఈ యుద్ధములో సేల్సు సొసైటీలు, నేతసంఘములు, పాలసంఘములు వగైరాలద్వారా ఒక అపూర్వమైన అభివృద్ధి కాంచుచున్నది. 1931 వ సంవత్సరములో ప్రపంచమునంతయు ఆరంభించిన ఆర్థికమాంద్యమువలన ఈ ఉద్యమము పెద్దదెబ్బలకు గురియైంది ఈ ఉద్యమపు అభివృద్ధియే ఆగిపోయి, వెనకంజ వేసినట్లాయెను. అనేక సహకార సంఘములు సర్కారుచే రద్దుచేయబడెను. హఠాత్తుగ ఆస్తిపాస్తుల విలువలెగ్గి, ధనమునకు ధరతగ్గి ఆర్థికప్రపంచమున అల్లకల్లోలము పుట్టిచేను ఇందుకల్ల మనము నేర్చుకొనవలసిన గుణపాఠము, సహకారోద్యమముయొక్క నడకడబడి ప్రపంచస్థితిగతుల ఎనుడు మనుడులకు లోనై వాటిని అనుసరించియే యుండును. రాజకీయములు, ఆర్థికపరిస్థితులు పట్టి ఉద్యమముల పురోభివృద్ధి అన్నియు ఒకదాని నొకటి ఆధారము చేసికొనియే సాగుచుండును. ఇతరులతో సంబంధము తెంచుకొని సహకారోద్యమము నల్దిక్కుల వ్యాపింపగలదనుట భ్రమ కాని ఒకతూరి సహకారసంఘములు స్థాపింపబడి, సక్రమముగ సాగుచుండినచో ఎన్నితీ కాలములలో కష్టపరిస్థితులను సులువుగ ఎదుర్కొనగలుగుచున్నాము.

అస్వాభావికమగు వాతావరణం

ఈ వేడికనంతి రాజకీయ ప్రచారము చేయుట నా ఉద్దేశ్యము కాకపోయినను, నిజముచెప్పిన రాజకీయములవలె కాస్పింపక తప్పదు. ఏ సదుద్యమమునకైనా మన పరిపాలన మనకు ఉండవలెను మన కష్టసుఖముల సరిచేసి, బలపడిన అభిమానముతో చూపి, అవసరమగు ధనమును, సాహసమును బెచ్చించి మన పనులు మనము నిర్వహించుకొనవలయును. అందులకే మన ప్రభుత్వమును మనము కోరుచు. అట్టి మన ప్రభుత్వమును మనము కోరుటయే అపరాధమైపోయి దేశములో ప్రభుత్వమునకును ప్రజలకును సంఘర్షణ ఏర్పడినది. సహకారము లేకపోయినందువలనే సంఘర్షణ ఏర్పడినది. దానిచే నాయకులను నిర్బంధములో పెట్టియు, చూచూలుగుర్లు ఉపన్యాసముల నిషేధించియు, పత్రికా స్వాతంత్ర్యమును కట్టివేయుట, ఒక అస్వాభావికమగు వాతావరణమును కలుగజేయుటచే దుష్టుకర్రల చూపించుటచే పరివాలన పెట్టుకొని పోవుచున్నారే తప్ప ప్రజల అభిమానముల చూరగొని, వారికి ప్రోత్సాహ మిచ్చి, వారి సదుద్యమముల అభివృద్ధినొంచి, పరివాలన సాగించుటలేదు. ఇట్టి విషమపరిస్థితులలో సహకారోద్యమము విరసించి, తన సోదరుల దశదిక్కుల వ్యాపింపచేయలేకపోయినచో ఆశ్చర్యము లేదు. ప్రభుభక్తిని ఆదరించినట్లే దేశభక్తిని ఈ ప్రభుత్వము ఆదరించలేదు ఒ వుబుద్ధరుల నమ్మనంత, దేశోద్ధారకుల నమ్మలేదు. డిప్యూటీ రిజిస్ట్రారులపై గల విశ్వాసము ప్రజలపై చూపజాలరు. ప్రభుత్వమును సహకారోద్యమ మన్న సానుభూతియే గాని, హృదయమును స్పృశించు ప్రేమలేదు.

స్వరాజ్యావశ్యకత

సహకారోద్యమము సజీవముగ ప్రబలవలెనని కోరువారు ప్రతివారును స్వరాజ్యమును తప్పక అభిలషింపవలెను. అందులకై కృషిచేయవలెను.

మన స్వరాజ్యము ఆత్మగౌరవము, మన నిత్యోల్లాసమునకై కోరునదికాదు. కేవలము మన భవిష్యత్తును భద్రపరచుకొనుటకై అభిలషింపదగినదియును కాదు. యుద్ధము తర్వాత, అది కేవలము మనకొరకే అనక పైపైనది. అంతర్గతిక పరిణామ జాతీయ ప్రభుత్వముక్రింద పరిపాలనలో పరప్రభుత్వముక్రింద కానేరదు. మన నాయకర్వమున మన దేశసంరక్షణము మనము కాపాడుకొనుచున్నామను చైతన్యము మహామంత్రమువలె దేశమున పనిచేయుకలదు. ఆహారసమస్యల జాతీయప్రభుత్వము పరిష్కరించినటుల ఈ సర్కారు చేయలేదు

అధిక చలామణి - ప్రభుత్వపద్ధతుల విమర్శ

అన్నిశాఖలలోను, అన్నిడిపార్టుమెంటులలోను, విస్తరించుచున్న లంచగొండితనమును నిర్మూలించి ధ్వంసముచేయుటకు అన్యోన్యసహకారము అవసరములేదా? ప్రభుత్వము పై విశ్వాసమును తొలంచు మహాజాడ్య మిది. ప్రజల పిప్పిచేయుమహాయంత్రమిది. దేశమును ఆవరించియున్న మహాబాధలలో నిది యొకటి. పెరుగుచున్న ధరలపై, ధనబాహుళ్యమునకు విరుగుడులేదా? దినమునకు దాదాపు 20 కోట్లు ఖర్చుపెట్టు ఇంగ్లాండులో ఇన్ఫ్లేషన్ లేనపుడు, మనదేశములో వచ్చుటకు కారణమేమి? అధికారుల సంకుచిత దృష్టియే కదా కారణము. దిగుమతి యగుచుండిన అవసరములైన వస్తువులు ప్రస్తుతము లభ్యము కాకపోయినందునను, సైన్యములోను యుద్ధకర్మాగారములలోను పనిచేయువారలకు ఎక్కువజీతములు వచ్చుటచేతను, ఎక్కువమందికి కూలిదొరకి ఎక్కువ సంపాదించుచున్నందున ధనము బజారులోనికి వచ్చుచున్నదే తప్ప, తిరిగి ఖజానాలలోకి, బ్యాంకులలోకి వెళ్లుటలేదు. అందుచే ధనబాహుళ్యము, అందుచే ధనము విలువలెగ్గి వస్తువుల ధర హెచ్చుట సంభవించినది. దీనికి వలయు ముందుజాగ్రత్త చూపియుండిన యీ అనర్థములు ఇంత భయంకరముగ పొడసూపకపోయెడివి. గనులలోను, కర్మాగారములలోను, ఉత్పత్తి అధికమై ధనము వచ్చిపడెను. బంగారము పోయి, దేశములోని ధనమును హెచ్చించెను దీనిని ఎదుర్కొనుటకు యుద్ధపత్రాలు కొనిపించడములో తమ శక్తిసంతియు వినియోగించుచున్నదికాని, జాతీయ నిర్మాణమునకు ప్రభుత్వము పూనుకొనుట లేదు. లేనిపోని పిప్పిపిచ్చి వస్తువుల దిగుమతిచేసి ద్రవ్యమును తగ్గింపచూచుచున్నదే కాని దేశీయ పరిశ్రమల సుస్థిరమైన పునాదులపై నెలకొల్పుటకు యత్నించుటలేదు ఇందుచే మన దేశపు ఉత్పత్తికి లోటు ఆపాదించగలదు. యుద్ధానంతర మున మన పెయ్యికోట్ల పౌనుల స్టెర్లింగ్ శాలనన్నల ఏ పద్ధతిని సరిగా వినియోగించెదరో దానినిబట్టి మన భవిష్యత్తు ఆధారపడియుండును. వర్తమాన భవిష్యత్తు అవశ్యకతలబట్టి మాచిన మనకు స్వరాజ్యము అత్యంతావశ్యకమగుచున్నది. ఆ పెద్దమనుష్యులమరచి పరపతిసంఘములు, పాలసంఘములు పెట్టుకుంటూ ప్రొద్దుగడిపితే సరిపోవునని తలమల పడియే యగును.

తాపములు

1931 సం॥న ఆకరించిన ఆర్థికమాంద్యమున సహకారోద్యమము త్రొత్తతాకుడులను ధీకొనవలసివచ్చెను. రైతుల పంటల ధరలు, పాలముల ధరలు తగ్గుటచే వసూలు కావలసిన బాకీలు కాక విషమపరిస్థితులు ఏర్పడెను. ఉద్యమముయొక్క నిజస్వరూపము బయటపడెను లోపములన్నియు కన్నులకట్టినట్లాయెను. నూతనధోరణిపై ఉద్యమమును నడిపించవలెనని ప్రజలు అభిప్రాయపడిరి. తోడనే కాకున్నను కాంగ్రెసుప్రభుత్వము వచ్చిన తర్వాతనైనను ఒక విచారణ కమిటీ నియమించి విజయరాఘవాచారి అధ్యక్షతక్రింద నియమింపబడెను. ఎంతెంతో శ్రమకోర్చి ఆకమిటీవారు చేసిన సిఫారసులను ఒక పెద్దదానినైనను గవర్నమెంటువారు అంగీకరించలేదు. అందుచే జనబాహుళ్యమునకు మరింత ఉపయోగపడునటుల కాలేకున్నది, ఈ ఉద్యమము. ప్రజలు యిబ్బందులు పట్లనే యున్నవి. కాగా యుద్ధము హెచ్చినది. వారి లీదరికము, వారి అప్పులబాధ, వారి వ్యవసాయపు యిబ్బందులు, వారి పశువుల కష్టములు అన్నియు గొట్లున్నవి అట్లనే యున్నవి. ఇతర నిధుల సంఘములకు కొంగ విస్తరణ, అభివృద్ధి చూపినను వేయలేనంత నేవకేయ జాలనన్నవి కనుక సంఘముల పద్దేలు పెక్కుచోట్ల పెరుగుటయేకన్న, జెర్కులీ వెల్లులేయున్న అధికముగ నన్నదన్న ఈ ఉద్యమప్రతిత్త్వము అర్థము కాగలదు.

ఇట్టి సమావేశములలో సహకారోద్యమమును విపరీతముగ పొగడి, దాని ఉన్నతోదర్శములను కన్నులకియగుట పెట్టినంత మాత్రమున ప్రయోజనము లేదు. లోటుపాటులనుగూడ గుర్తించి పరిహరించుకొనుటకై ప్రయత్నములను ఆలోచనమును చేయవలసియుండును. ఈ ఉద్యమముపై నాకు భూతకలవాడను కానట్లే, ఇది విస్తరిల్లి ప్రజలకష్టముల తీర్చవలయునని కోరువాడను. కాబట్టే నా అభిప్రాయములను కొన్నింటిని తెలియపరచితిని. అవి కొంత కటువులైనను మీరు దీర్ఘముగ విచారించెదరనియే తలచెదను.

* * *

శ్రీ సి. రాజగోపాలాచార్యులుగారి స్వాగతోపన్యాసము

విజయవాడ సెంట్రల్ కో ఆపరేటివు బ్యాంకుకు 20 సంవత్సరములుగ అవిచ్ఛిన్నముగా అధ్యక్షులుగా నుండి బ్యాంకు అభివృద్ధికి పాటుపడిన శ్రీ సి. రాజగోపాలాచార్యులుగారు స్వాగతోపన్యాసమొసంగుచు బ్యాంకుయొక్క పూర్వచరిత్రను, ఈ రాష్ట్రమున సహకారోద్యమ చరిత్రను సింహావలోకనము కావించిరి

అన్ని సమస్యలను పరిష్కరింపతగిన ఉద్యమం

ఇంతవరకు సహకారము ప్రజాజీవనమునందక్కడక్కడ కొన్ని భాగములను స్పృశించి చూచినదేగాని మానవజీవితమునకు సంబంధించిన యావత్తు సమస్యలను పరిష్కరించుట కుపయోగింపబడలేదు. అంతర్జాతీయ కష్టములను పరిష్కరించుటకు గూడ సహకార ఉపయోగింపగలదను భావ మిప్పుడిప్పుడు ప్రబలమగుచున్నది. యుద్ధానంతరము చేయవలసిన పునర్నిర్మాణ కార్యక్రమమును నడుపుటకు అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించుటకును, తుదకు అంతర్జాతీయ సైన్యమును, యుద్ధపరికరములను నిర్మించుటకు గూడ ఒక అంతర్జాతీయ సహకార సంఘమును నియమించుటకు మిత్రమండలిలో నున్న రాజ్యములవారు యోచించుచున్నారు. సామ్రాజ్యములో చేరిన అన్ని దేశములలో అంతర్దేశీయ వ్యవహారము లన్నియు, సహకారపద్ధతులమీద జరుపవలెనని ఇండియా రాజ్యాంగ కార్యదర్శియైన అమెరీగారి మధ్య చెప్పియున్నారు. జాతీయమైన సహకారము లేనిచో సామ్రాజ్యదేశముల మధ్య సహకారముగాని, అంతర్జాతీయ సహకారము గాని నిర్మించుటకు వీలు లేదు. మానవసంఘమును స్థిరమైన పునాదులపైన నిలుపవలెనన్నచో అడుగునుంచి పైవరకును సర్వతోముఖముగ సహకారము అమలు జరుపవలెను.

ప్రభుత్వము సంపూర్ణ సహకారసంస్థ

న్యాయముగ జూచినచో ప్రభుత్వమే సంపూర్ణమైన సహకార సంస్థ. ప్రజల కొరకు, ప్రజలచే నిర్వహింపబడు, ప్రజలయొక్క ప్రభుత్వమే ప్రజాప్రభుత్వము. ప్రభుత్వము చక్కగా జరుగుటకు దాని శాఖలన్నియు సహకారము చేయవలెను. ప్రస్తుతము అమలుజరుపుచున్న సహకారవిధానము కేవలము రైతులు పండించు పంటలను విక్రయించుటకు మాత్రమే సహకారిగ నున్నది. అదియంతటితో నూరుకొనక ఆ పంట పండు భూమికికూడ వ్యాపింపవలెను. గ్రామములోని భూములెల్ల వ్యక్తిస్వామ్యము లేకుండా గ్రామస్థులందరికిని సమష్టి హక్కుగా నుండవలెను.

ఉమ్మడి సొత్తు

భూమ్యాకాశ వాయ్వగ్నిజలము లను పంచభూతములు సర్వమానవులకు హక్కుగల ఉమ్మడిసొత్తు కాని వ్యక్తులు తమ యింటియందు కట్టివేసికొను సొంతసొత్తుగ నుండగూడదు.

"సమానీ ప్రపా సహవోన్న భాగః." అన్నము, జలము అందరును సమానముగ ననుభవించవలె నని అథర్వణవేదమునందు చెప్పబడినది.

వ్యక్తులకు ఆస్తిహక్కులు కలిగినంతటనే ఒక్కొకడు తాను తీసికొనగలిగినంత భూమిని లాగికొనుటకు, తాను నాక్కడే బాహుళ్యముగా అనుభవించుటకు ప్రయత్నించును. తాను ఎక్కువ భాగ్యవంతుడై యితరులను కృశింపచేయును. దీని ఫలితముగా స్పర్థలు, తగవులు, కక్షలు యేర్పడును. గ్రామములో భూములను సామూదాయికముగా చేయువిధముగానే వ్యాపారము, వాణిజ్యము, పరిశ్రమము లన్నియు సహకారసంస్థలద్వారానే జరుపవలెను. పట్టణములలో గృహములు స్థలములు సహకారసంస్థలకు చెందియుండవలెను. గృహనిర్మాణము సహకారసంస్థలద్వారా చేయవలెను. ఆస్తియుండుగాని వ్యాపారమునందు గాని వ్యక్తికి హక్కు వుండకూడదు. ఇందువలన ధనవంతులు బలవంతులై లాభములెల్ల చేజిక్కించుకొని, సౌఖ్యమనుభవించు క్యాపిటలిజంపద్ధతి కవకాశము లేకుండపోవును కష్టపడి అర్థోత్పత్తిచేయు పారిశ్రామికులకు లాభములందు పాల్గొనుటకవకాశము కల్గును. "ఎవగంగా రంభభైనా నేకులె వడకువ్, వసుధేశుడైన దున్నునన." అను శ్రీనాథమహాకవి పద్యము సార్థకమగును. ఒకడు చెమటనోడ్చి కష్టపడుట దాని ఫలితము నింకొకడనుభవించుటయు నుండదు. అన్నవస్త్రములు లేక బాధపడుచు జాలికగించు దురదృష్టవంతులుండవలసినపని లేదు. అమితధనమును కూడబెట్టిన మహానుభావులు ప్రపంచంలో తమ గొప్పతనమును దాతృత్వమును ప్రకటించుటకొరకును, ఈప్రకటన నాధారపరచికొని యింకను స్వప్రయోజనములు పొందుటకును, తాము చేసిన పాపములకు పరిహారముగనూ, తమ మోక్షసాధకముగానూ తమ లాభములలోనుంచి రవ్వంత సొమ్ము దిక్కులేని దరిద్రులకు భిక్షాదానము చేయుటయు అవసర ముండదు. ఏదోపనిచేసి జీవనముచేయ శక్తిగల ప్రతివానికిని, పని చూపించవలసిన విధి ప్రభుత్వమువారిది. అనారోగ్యమున, అంగవైకల్యమున, అశక్తతవలన, నిరాధారులై బాధపడువారిని సంరక్షించుభారము ప్రభుత్వమువారిది. తమ్ము సంరక్షించుటకు ప్రభుత్వము ఒకటి వున్నదని వారికి ధైర్యము కలుగునట్లు చేయవలసిన బాధ్యతకూడ ప్రభుత్వము వారిదే. ఇంటింటికి తిరుగుచు వీధిలోనొక ప్రక్కన పడియుండి అన్నమో రామచంద్రా యని అల్లాడుచు యాచించు నిరాధరులదరిద్రుల స్థితి హృదయవిదారకముగ నున్నది అట్టివారికి గెవుడొకడున్నాడని కూడతో బుబకట్టను. ఆకలిబాధతో మలమల మాడుచున్న వానికి డేవుడు అన్నరూపకముగా ప్రత్యక్షమైతేనేగాని, దేవుడొకడున్నాడని అతనికి నమ్మకము కలుగదని మహాత్ములు చెప్పియున్నారు.

పీడల నిర్మాణము, మోటారుబస్సుల నిర్మాణము, విమానముల నిర్మాణము, ఇతర సంపర్క మార్గయాసముల నిర్మాణము మొదలైన గొప్ప పరిశ్రమలను, విదేశవ్యాపారమును, దేశములోకెల్ల బలవత్తరమైన సహకారసంస్థయగు ప్రభుత్వమే నిర్వహించవలెను. దీనివల్ల వచ్చు లాభములెల్ల ప్రజలకు లాభములకొరకు వినియోగించుటకొరకు ప్రభుత్వ మొక ధర్మకర్తగ నుండవలెను.

సహకారసిద్ధాంతములు ప్రజాజీవనమునందలి సమస్తవిషయములలోను ఉపయోగించవలెనన్నచో సర్వవిధముల స్వతంత్రమైన ప్రజాప్రభుత్వ ముండితీరవలెను.

కో-ఆపరేటివు సొసైటీల జాయింటు రిజిస్ట్రారు రావుబహదరు జె. సి. రాయుడు గారు సభను ప్రారంభించుచు ఉపన్యసించిరి.

—

వాల్సామత్తయా

న్యూయార్క్, ఏప్రిల్ 18: మార్చి 20 తేదీన కనుపడకుండాపోయిన వాల్సామత్తయాజాడ ఇంతవరకూ తెలియలేదు. రాయిటరు

COMPEINY TRADE MARK M.P.CO 80s 80s GUARANTEED

PALAYAKAT COMPANY M.P MADRAS. TRADE MARK

PALAYAKAT COY., LTD. MADRAS. TRADE MARK

M.P.CO TRADE MARK

హెచ్చరిక

ప్రజలకు ఇందుమూలమున తెలియజేయున దేమనగా, మద్రాసు పలయకాట్ కంపెనీ లిమిటెడ్, "సంగునిలయం" నెం. 31, ఆర్మీనియన్ వీధి, జార్జిటౌను మద్రాసు, వారు దీనిలో చూపబడిన గుర్తులు, పేర్లు, తమ గుర్తులు, లుంగీలపైన, ఇండియాలోను, బయటను ఎన్నో సంవత్సరాలుగా వాడుచున్నారు. సదరు సరకులకు యీ గుర్తులు, పరిపాటిగా ఏర్పడిపోయి ప్రజల మనస్సులలో, అవి కంపెనీవారిసరకుల ట్రేడుమార్కులుగాను పేర్లుగాను పేరుగాంచియున్నవి. యీ గుర్తులు, పేర్లులేక దాని పోలినవి యెవరైనను తమ సరకులకు అనుకరించి అవి సదరు మద్రాసు పలయకాట్ కంపెనీ, లిమిటెడ్. వారి సరకులుగా అమ్మచూపినచో వాటిని గురించి మోసపోవద్దని ప్రజలకు హెచ్చరించడమైనది. ఈ ట్రేడుమార్కులను, పేర్లను, వాడి మోసముచేయు వారిపైన యీ కంపెనీవారు కోర్టుద్వారా తగు చర్య తీసుకొందురు.

మేనేజరు,
ది మద్రాసు పలయకాట్ కంపెనీ,
లిమిటెడ్.
"సంగునిలయం"
31, ఆర్మీనియన్ వీధి, జి. టి. మద్రాసు.

COMPEINY TRADE MARK M.P.CO 60s 60s GUARANTEED

PALAYAKAT COMPANY S.K MADRAS. REGD TRADE MARK

PALAYAKAT COMPANY K.K MADRAS. TRADE MARK

PALAYAKAT COMPANY M.M MADRAS. TRADE MARK

ఉచితము
గాఢంగా నిద్ర పట్టుటకు
అద్భుతమైన శాస్త్రీయ పరిశోధన

మా "వెస్టన్" వాసన చూచినచో గాఢంగా నిద్రపట్టుతుంది. రెండుగంటలవరకు మెలకువరాదు. రెండుగంటలలోపుగా మేలుకోవాలంటే "యాక్షన్"ను వాసన చూపాలి. ఇది హాని చేయదు.

"వెస్టన్", "యాక్షన్" కొనువారికి అందమైన యువతుల ఆర్టుఫోటోల సెట్టు పంపబడును. వెస్టన్ సీసా రూ. 2-15-0, యాక్షన్ రూ. 2-15-0. పోస్టేజీ వేరు 3 (2-60)

AMERICAN MAGIC HOUSE,
(A. P.) Halqa No. 22, Amritsar.

ఒహుమానము రు. 1000.

మెనోలైట్ పిల్సు అనేకరోజులుగా నిలిచిపోయిన బురుస్రావమును ఒకేదినములో పర్కటపరచును. వెల రూ 5-8-0 మెనోలైట్ స్పెషల్ బురుస్రావమును వెంటనే చేకూర్చుటకు క్రిగిలది వెల రు. 12-4-0 గ్యారంటీ: సాంబ: 2 సం॥ శాశ్వతముగా గర్భనిరోధానికి గొప్ప ఔషధము వెల రు. 5-4-0 నిరంతర గర్భనిరోధమునకు రు 10-4 పీటివల్ల గుణములేదని నిరూపించువారికి రూ 1000 బహుమానము.

KAVIRAJ L SINGHA, (A P M.)
Gawalmandi, LAHORE. 3 (2-91)

అగ్ని, మోటారుకారు భీమాకు

యునైటెడ్ ఇండియా

ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కం॥ లి॥

యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ, ఎస్ప్లనేడ్, మద్రాసు.

టెలిఫోన్ : 4241
Grams : "UNIGEN"
పోస్టుబాక్సు : 1207.

మిత్రులారా
వీటిలో మీకేది
ప్రియమైనది ?

స్వస్తిక్ టాయిలెట్ సబ్బులు

ఈ 5 స్వస్తిక్ సబ్బులలో మీకు నచ్చింది తీసుకోండి. అది మీకు మనసారా నచ్చుతుంది.

సంవత్సరాల తరబడి పరిశోధన, బాగా పరిశీలించిన రసాయనాలు, శతకణ్మాత్రంకూడా కల్తీలేని మూలికాతైలాలు, ప్రశస్తమైన ప్రాంత్ దేశపు పరిమళాలు. యీ స్వస్తిక్ సబ్బులను ప్రశస్తమైన సబ్బులుగా చేసినవి.

ఈ ఐదురకాలకూడా మీ చర్మారోగ్యాన్ని, సౌందర్యాన్ని పెంపొందించుటలో పేరొకటి సాటిలేదు.

కాంతి దాని యొక్క నాజూకైన పరిమళంతో మీకు ఆనందము కలుగ చేస్తుంది.

నీకాయి మీ కేశాలను బలపరుస్తుంది.

శాండల్‌ఉడ్ తన నాజూకైన సుగంధంతో మీకానందం గొల్పుతుంది.

నీం క్రిమిసంహారణ చేస్తుంది. వీటిలో దేనినైనా వాడి మీచర్మం ఆరోగ్యవంతముగా, మృదులముగావుండడం గమనించండి.

N.S.79

THE SWASTIK OIL MILLS, LTD. BOMBAY 15

స్వస్తిక్ ఆయిల్ మిల్సు లిమిటెడ్, బొంబాయి. 15.
సేల్సుడిపో : 21, బేకర్‌స్ట్రీట్, మదరాసు.

జీవిత బీమాకు
బాంబే మ్యూచుయల్
లైఫ్ ఎస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్
బాంబే మ్యూచుయల్ బిల్డింగ్
హార్నబీ రోడ్, బొంబాయి.
ఇండియాలో పురాతన బీమా సంస్థ

మేనేజింగ్ ఏజంట్లు: ఎస్. వీ రామస్వామి అండ్ బదర్స్
బాంబే మ్యూచుయల్ లైఫ్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్., లిం.

లండన్ కార్మిక మహాసభకు

ఇండియన్ లేబర్ ఫెడరేషన్ ప్రతినిధులు

న్యూఢిల్లీ, ఏప్రిలు 7:

లండన్‌లో జరిగే ప్రపంచ కార్మిక సంస్థల మహాసభకు ఇండియన్ లేబర్ ఫెడరేషన్ పక్షాన వి. వి. గిరి, సుశీల్ కాంత్, యస్. ఎ. ఖాన్ గారలు ప్రతినిధులుగా వెళ్లనున్నారు.

మదరాసు రేడియో

21-4-1944 శుక్రవారం

(వి. యు. యం 211 మీ) ఉ॥ 8-30. మా॥ 2-10 రాజలక్ష్మి సంతానం. మా॥ 1-0 శ్రీలతై తెలుగులోప్రసారం. 1-40, 3-0 రికార్డులు 2-30; సా॥ 4-30 సి. రామచంద్రరావు (వీణ) 5-30 ఏ. యస్. చంద్రశేఖరయ్య (వీణ) 6-40 జంత్రసమ్మేళనం, 7-10 వి. జే. వర్మ (మురళి) 8-0 ఏ. యస్. చంద్రశేఖరయ్య (వీణ) 9-45 ప్రపంచవ్యవహారాలు(వి. వి. సి. ప్రసారం. రా॥ 10-10 వి. జే.వర్మ (మురళి)

మదరాసు 2. ఉ॥ 7-40: మా॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 6-40 రస తరంగిని. 7-10 గ్రామీయులకై తెలుగులో కార్యక్రమం 9-30 శ్రీరామ చిత్రకూటగమనం. - యస్. లక్ష్మీనరసమ్మచే తెలుగు హరికథ.

దేశరక్షణ: కాంగ్రెసు వైఖరి

సం. రా. కాంగ్రెసు వామపక్షీయుల తీర్మానం

లక్నో, ఏప్రిల్ 17:

ఈమధ్య కొరాంగ్రెసునుండి కదుపబడిన సం. రా. పక్షీయ కాంగ్రెసు వాదులపక్షాన దేశము నేడు అవ్వవలసిన విద్యామంత్రి అయిన సంపూర్ణానందుగారి అధ్యక్షతన త్రిలోక్ నాథ్ మంటపంలో సమావేశమయ్యెను.

డా॥ కట్జూగారిచేత ఉపపాదింపబడి ఎ. జి. ఖేర్‌గారిచే బలపరుపబడి ఈ క్రింది తీర్మానము ఆమోదింపబడెను.

"జపానుసేనలు అస్సాములోకి చొరబడుటను ఈ సభవారు చాలా ఆదుర్దాతో గమనించుచున్నారు. ఇదివరలో ఆక్రమణ కల్లనేగాక ప్రస్తుతము శత్రుదండయాత్ర బాధనుకూడ సహింపవలసిన అస్సాము ప్రజలకు సానుభూతిని తెలియజేయుచున్నారు. కాంగ్రెసువారికి, ఇంపీరియలిజము ఎడలగల విముఖతను మరొకసారి వెలడిచేయుచూ, ఉన్న కష్టములను, అడ్డంకులను, మరచి అస్సాంప్రజలు తమ శక్తివంతనూ వినియోగించి జపాను దండయాత్రను నిరోధించెదరని ఈ సభవారు నమ్ముచున్నారు సర్వ సమయములందును దండయాత్రను నిరోధించి దేశరక్షణనిర్వహణకు కాంగ్రెసు కట్టుబడియున్నది."

యుద్ధపు యుద్ధములో భారతదేశము పాల్గొను విషయములో భారతీయులను సంప్రతించనందువల్లనే కాంగ్రెసువారు రాజీనామా నిచ్చిరని ఈ తీర్మానము ప్రతిపాదించుచు డాక్టరు కట్జూగారు తెలిపిరి. అప్పటి సమయంలో భారతదేశానికి యుద్ధభయం లేదు. అయినప్పటికీ కాంగ్రెసువారు దౌర్జన్యపరులు లందరికీ, స్వతంత్రేచ్ఛల మని వెల్లడిచేశారు. అప్పటికీ, ఇప్పటికీ కూడా వారి కదేయుద్దేశము. సర్ స్టాఫర్డ్ క్రిప్స్ ఈదేశానికి వచ్చినపుడు దేశం అనేక పుకారులతో నిండిపోయింది. కొన్ని ప్రాంతాలలో జపానువారు బాంబులు వేశారు. దేశరక్షణ తమ కృతనిశ్చయమనీ, దౌర్జన్యపరులను నిరోధించెదమనీ, గాంధీజీ మొదలైనవారు తెలియజెప్పారు. కాంగ్రెసు వైఖరి ఎప్పుడూ విస్పష్టంగానే ఉన్నది. యుద్ధం ప్రారంభమైనప్పుడు ఎలా ఉన్నదో కాంగ్రెసువారి వైఖరి ఇప్పుడూ అలాగే ఉన్నది. పరాయివారు వచ్చి తమకు స్వాతంత్ర్యభిక్ష పెట్టెదరని వాళ్ళెదురుచూడ ఆశించటంలేదు. దేశాన్ని రక్షింప నడుము కట్ట సిద్ధులైఉన్నారు. భారతీయులే తమదేశమును రక్షింపవలెను. ఈ పరీక్షాసమయంలో అస్సాంప్రజలకు అందరి సానుభూతి ఉంటుంది దురాక్రమదారుని నిరోధించుట ప్రతిభారతీయుని ధర్మమైయున్నది అని కట్జూగారు తెలిపిరి.

తీర్మానమును బలపరచుచూ, అస్సాము పరిస్థితులయెడల ఆదుర్దాను చూపి దేశరక్షణ ప్రజాసహకారమున్నగాని సాధ్యపడదని కాంగ్రెసు తెలిపెనని చెప్పిరి. ఎక్కడనైనాసరే దండయాత్రదారులను నిరోధించవలెనని మొదటినుండీ కాంగ్రెసు ఆశయము. జపానుపైనా దండెత్తినపుడు కాంగ్రెసు తన నిరసనము తెలిపినది. పరాయి దేశ దండయాత్రను నిరోధించటము కాంగ్రెసుకు అనాదిగా మాత్రము ఉన్నది అని చెప్పిరి.

కాంగ్రెసు మొదటినుండీ ఫాసిస్టుస్ఫూర్తి లేకమైనదనీ, ఇటలీ అబిసీనియాపైన దండెత్తినపుడు ఇటలీకి పెట్రోలును సప్లయి చేసినందుకు గహించినదనీ, బర్మాలోదు మూసినపుడు కూడ అదే విధముగ నిరసనను తెలిపినదనీ, సంపూర్ణానందుగారు చెప్పిరి. తీర్మానము ఆమోదింపబడెను.

1944 డిసెంబరులో జరిగే మునిసిపలు ఎన్నికలలో కాంగ్రెసు పాల్గొని ప్రజలు కాంగ్రెసుకు అండగాఉన్నారనేది తెలియజేయాలని మరొక తీర్మానం అంగీకరింపబడెను. అభ్యర్థుల నియామకమునకు ఒక బోర్డును నియమించుటకు అధ్యక్షునకు అధికార మివ్వబడెను. రాజకీయ ఖైదీలను జైలులో ఖరీగా చూడటము లేదని నిరసన తెలుపుచు మరొక తీర్మానము ఆమోదింపబడెను. అ. ప్రె.

అసాంలో జమైతుల్ ఉలేమా సభ్యుల అరెస్టు

సిల్హెట్, ఏప్రిల్ 14:

అసాం రాష్ట్రీయ జమైతుల్-ఉలేమా సభ్యులు ఎనముందుగురు నిన్న సిల్హెట్‌లో అరెస్టుచేయబడినారు. బలియను వాలాబాను దినోత్సవ సందర్భంలో లైసెన్సు పొందకుండా ఉత్సవం జరిపినారన్న నేరంమీద వీరు అరెస్టుచేయబడినారు.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:

ఫ్లీట్ కాన్సిల్లో ముస్లిమ్‌లీగ్ పార్టీ నాయకుడగు హసన్ ఇమాంగారిపై, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లను కొనలేదని లేబడిన కేసు ఉపసంహరించుకోబడినదని తెలుస్తున్నది. (యు. ప్రె)

గోదావరి పుష్కరములు

ఆంధ్రమహాసభవారికి ఒక సూచన

రాజమహేంద్రవరము, ఏప్రిల్ 15:

శ్రీ సం. రామకృష్ణ శర్మగారిట్లు వ్రాయుచున్నారు:—

రాబోయే జూన్ మాసమున జరుగు గోదావరీ పుష్కరముల సందర్భమున ఆంధ్ర మహాసభవారు రాజమహేంద్రవరమున కొన్నిరోజులు చేయదలచినట్లు పత్రికలలోపడినది. మహాసభవారు చేయుయేర్పాట్లు:—జాతీయ పరిశ్రమల ప్రదర్శనము, సంగీత సాహిత్యాదులు మొదలగునవి.

యీసందర్భమున ఆంధ్ర మహాసభవారి ఉదాత్తమైన కర్తవ్యమేమో కొంచెము దీర్ఘముగ యోచించవలసియున్నది. మహాసభవారి పైయేర్పాట్లు పుష్కరసందర్భమున యిచటకివచ్చు యాత్రికుల కెంతవరకు ఉపయోగపడునో యోచింపుడు. అసలు పుష్కరములకు ప్రజలేమి వస్తారు? సంవత్సరము సంవత్సరములకొకసారి బృహస్పతి ఒకొకానొక నదీజలమును సమాకర్షించుట తత్సంయోగముచేత నదీజలమును నూతనశక్తు లుద్భవింప పర్వదేవతలు నా జలములందు సన్నిహితులై యున్నతరి, ఆ సమయమున పితృదేవతలు దర్పణాదికములు వదలినచో నవి యెక్కువగ ఫలితము లిచ్చునని జెప్పుదురు- ఈ యాత్రికులు గోదావరీజలముల స్నానమాడి పితృదేవతా తర్పణము లాచరించి పుష్కరముల చెట్టుకొందురు. ఆంధ్రదేశమునగల మహానదులలో గోదావరి గొప్పది. అట్లే పుష్కరములును గొప్పగ జరుగును. భారతదేశమం దన్ని ప్రాంతములనుండియు ప్రజలు వత్తురు ముఖ్యముగ వారికి కావలసిన యేర్పాట్లు 3 1. భోజనము, 2 వసతి, 3. వైద్యసహాయము. ప్రస్తుతము యిచట గల హోటళ్లు మామూలురోజులలోనే అధ్వాన్నముగ నున్నవి. నిజము చదింపవలసిన యీపట్టణమున భోజనసదుపాయములు సున్న. ఇకలక్షలాదిజనులు వచ్చునప్పుడు తిండికి మాడవలసిన దే. భోజనమువిషయమై ఆంధ్రమహాసభవారు పూనుకున్నచో చాలబాగుగ నుండగలదు. మహాసభవారు ధాన్యాదుల సేకరించి పెద్దలయాజమాన్యమున యిన్నిసుపేటలోను, గోదావరి స్టేషనుసమీపమునను రెండు మంచి పుష్కలమైన హోటళ్లు యేర్పాటు చేసి తన మాత్రముగ పైకము తీసుకుని భోజనమిచ్చుట చాల సుఖమయినకార్యము, ముఖ్యముకూడను. వసతులకు పాకలు వేయించి చిన్నగదులు కట్టించి అద్దెలకు బసల నేర్పాటుచేయవచ్చును. వాలంటీర్ల సహాయమున దొంగతనములు లేకుండ యాత్రికులకు మంచి వసతి సహాయం ఆస్తి భద్రతయు చేకూరును.

వైద్యసహాయము, మ్యునిసిపల్ ఆరోగ్యశాఖవారు పూనుకొందురు.

భోజన వసతిసదుపాయములు రెండవను చేకూరిన పనుక ప్రస్తుతము సభవారేర్పాటు చేయుచున్న పేదలకు చూచుటకు యాత్రకు దుర్యత్నపడునుగాని, తినతిండి, పండు చాపయు దొరకక అల్లాడువానికి నృత్య సంగీతాది, విజ్ఞాన ప్రదర్శనములు యేటి యుపయోగము? పుష్కరప్రదర్శనముల సందర్భమున వచ్చు ప్రముఖులకు యిరువురు జమీందారులు విందు లొనర్చ సంతోషపూర్వకముగ సంగీకరించిరట. ఇక సామాన్యగతి యేమి ?

ఆంధ్రమహాసభాధ్యక్షులు, సభ్యులు, పుష్కరకమిటీసభ్యులు పైవిషయముల బాగుగ యోచించి తమ కర్తవ్యమును పాలింపకోరుచు, పైసదుపాయములనేసి యాత్రికుల మన్ననలను బొందగోరుచున్నాను.

గ్రామపరిశ్రమల ప్రదర్శనము

రాజమహేంద్రవరము, ఏప్రిలు 17:

రాజమహేంద్రవర గ్రామ సేవాసంఘ అధ్యక్షులగు రావుసాహెబు యం. వి. ఆర్. అనంతరావారిగారు, కార్యనిర్వాహులగు శ్రీ బుద్ధరపు సూర్యనారాయణగారును యీ క్రింది విజ్ఞప్తిని గావించుచున్నారు. "రాబోవు పుష్కర సందర్భములో రాజమహేంద్రవర గ్రామ సేవాసంఘము కుటీర పరిశ్రమల ప్రదర్శనాన్ని జరపడానికి నిశ్చయించిరి. ఆంధ్ర దేశంలో, వివిధ స్థలాలలో ఏర్పడి పనిచేయుచున్న గ్రామసేవా, గ్రామోద్ధరణ సంఘాలవారు ఇంతవరకు జరిపిన కృషి నివేదికలను పంపించ ప్రార్థన. ఇట్లు చేసిన నివేదికలన్నీ సమగ్రమైన నివేదికగా తయారుచేసి ప్రజోపయోగం నిమిత్తం ప్రకటించడం మా ఆశయం. తిండి, బట్ట, ఇతర జీవనాధారములకు సంబంధించిన కుటీర పరిశ్రమలు ఎక్కడెక్కడ జరుగుతున్నాయో, అలాంటి పరిశ్రమల ప్రదర్శనాలు ఎవరెవరు ఇచ్చే శక్తిమంతులో వారి చిరునామాలతో సహా మాకు తెలుప ప్రార్థన.

మదరాసు ధరలు

మదరాసు, ఏప్రిల్ 19:—

పేరెనగ: (531 పౌ॥ బాగా కి ఎక్కువోతై గడ్డంగుండా) క్రొత్తరకం పెషినపట్టు డిబా అపీమువెం 71-8-0: 72-12-0 పేడువెనగ మూడె (ఇంగ్లీషు బాండి 500 పౌనుగంది) 1 కి నెక్కురకం స్థానులేదు ఎప్పుపెల్లో పీల్స్‌టాక్సుతో వడ 169 0-0 పెంపాయ మూడె 3 పౌనుగం. రకాలు 1 కి 17-14-9 కొబ్బరికాయలు (పిలోసు రకం) 1100 కి 130-0-0. 150-0-0: పెంపో రకం కొబ్బరిచేరి 95-0-0. 105-0-0: అనుకరణ (సుల్ డిలెచరి) ఎప్పుపెద్దు పర్ బండ్లీకు బాండి 500 పౌనుగంది 1 వ రకం 206-0-0:

వర్కెరు: తాబ్బుకు 48-3-3. 49-8-3.

బంగారు, వెండి: వవరను 1-1 (దోకుకర) 52 4-0: వవరను 1 కి (విల్లరకర) 52 6-0 సెల్లా బంగారు కుడం 76-0-0: గోల్డు నూపాకు 1 కి 75-0-0: వీసు వెండి తుంగము 100 కి (రెడ) 138-4-0: తుంగెండి 1 కి 1-6 6.

స్వదేశీ మిల్లునూలు: మధురమిల్లునూలు 20" నెం. (10పౌ॥లరట్ట) బూడిదెరంగు స్థాకులేదు 40 నెం. (5 పౌ॥ కట్ట) బూడిదెరంగు 11-5-0 60 నెం. 11(5పౌనుదు) బూడిదెరంగు స్థాకులేదు 80 నెం (5 పౌనులు) 29-14-0

(కోయంబత్తూరు మిల్లునూలు) మదరాసు ధరలు 20½ కంబోడియా (10 పౌ॥ కట్ట) 14-4-0: 40 నెం కామధేను (10పౌ॥) 21-13-0: 60 నెం పయనీను (5 పౌను) స్థాకులేదు 60 నెం యడ. కొబ్బరి (11 వరకం పౌ॥ 5 కట్ట) స్థాకులేదు 60 నెం. అలగప్ప కొచ్చిన్ (5 పౌను. 21-8-0 80 నెం పయనీను (5 పౌనులు) స్థాకులేదు 80 నెం యితరరకాలు (5 పౌనులకట్ట 29-0-0: 100 నెం పయనీను స్థాకులేదు. దీపాలు యితర రకాలు స్థాకులేదు.

న్యూయార్కు- ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, ఏప్రిల్ 18:—

న్యూయార్కు ప్రత్తి: మే 20.87/20.87 జూలై 20 46/20.47: అక్టోబరు 19 78: 19 80 డిసెంబరు 19.59/19.59 జనవరి Mutilated మార్చి 19 35 / 19.35 మిడ్లింగ్ బోబరు 21-51

కుచెం (గరష్టధర) 21-06
(కనిష్టధర) 20 85

మేనెలా వాయిదా ధరలు

మే ప్రారంభం నెం	21.05
విన్న ,,	21 07
జూలై ముగింపు నెం	21.08
విన్న ,,	21.05

బొంబాయి మార్కెట్ ధరలు

బొంబాయి, ఏప్రిల్ 19:

వెండి హాజరు	138-12-0
,, సెటిల్మెంటు వాయిదా	136 2-0
బంగారు హాజరు	75-3 0
,, సెటిల్మెంటు వాయిదా	75-3-0
నవరను	51-12-0

శ్రీ పేదతల రంగారెడ్డిగారి పెరోలు

గిద్దలూరు, ఏప్రిలు 17:

కర్నూలు జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులును, అఖిలభారత కాంగ్రెసు కమిటీ సభ్యులును, ప్రస్తుతము దేశరక్షణ ఖైదీగానుండి, ఒక మాసము పెరోలుపై విడుదల గావింపబడిన శ్రీయుత పేదతల రంగారెడ్డిగారు ఇంకొక మాసమువరకు తమ పెరోలు స్వస్థత పొడిగించబడినటులు ప్రభుత్వమునుండి నేడు ఉత్తరువు వచ్చినది. తిరుగ శ్రీ రెడ్డిగారు మే 19 వ తేదీన తంజావూరు జైలుకు చేరవలయును.

(స్వ. వి.)

"ఎంతటి దీర్ఘవ్యాధులైనా మాకిగా బదర్పలుపును"
కలకత్తాలో హోమ్యోపాథ్రైగాంబిడపట్ల వైద్యం చేసిన
డా॥ గోపరాజు సత్యనారాయణమూర్తిగారి
— హోమ్యో ప్రకృతి చికిత్సలు —
పోస్టల్ వైద్యాలయం
ముప్పిడివరం, గోదావరిజిల్లా - బస్తాంబ్రు పంపును.

బహిష్టు పరిరక్షణముచేతనైనా సరే 4, 5 మాసములుగా నిలిచిపోయిన "బురుస్రవర్తిని" వాడిన తప్పక 24 గంటలో గుణము కన్పించును. దెరువుచేయును. ఖరీదు రు 2/8. నంతాన నిరోధమునకు "పర్వతి" శాశ్వతము రు. 3-0-0. శాస్త్రాలికము రు. 1-8-0 తపాలాఖర్చులు వేరే.

Kaviraj R. CHAKRAVORTHY,
Bhoanipore, Calcutta.
Stockists: Appah & Co., Esplanade, Madras

భారత వైమానికదళములో నేలపనులు



దిగువ తెలిపిన పనులలో మీకేది యిష్టముగా నుండును? ఇవియే కాక, యిటువంటి అనేకపనులు యింకను, విద్యాధికులైన యువకులకు సిద్ధముగా నున్నవి. భారతవైమానికదళములో, ఉత్సాహకరమైన నేలపనులను సంపాదించుటకు మంచి అవకాశ మిచట కలదు. మంచి జీతముతోపాటు, ఉచితముగా, నివాసము, గుడ్డలు, వైద్యసహాయము, ఆటలు, ప్రయాణపు వారంటులు, యింకా అనేకమైన సౌకర్యములు, కన్సెషనులు యివ్వబడును. భారతవైమానికదళములో మీరు యేపని చేయుచున్నను, మీకు అత్యుత్తమమైన 'తర్బీదు యివ్వబడును. ఈ అవకాశమును వినియోగించుకొనువారు, యుద్ధానంతరము, మంచి ఉద్యోగములలో పనిచేయుటకు శక్తిసామర్థ్యములు సంపాదించిన వారగుచున్నారు. భారత వైమానికదళములో తర్బీదు పొందియున్నయెడల, భవిష్యజ్జీవనోపాధికి మంచి పునాది యేర్పడును. ఇప్పుడే చేరి, భారతదేశమునకు, మీకు ప్రయోజనము చేకూర్చుకొనుడు.

మీరు నేలమీద పనిచేయుచున్నచో
వారు ఆకసమున విమానములలో
పనిచేయుదురు

1 ఆర్మరర్లు:-తుపాకులు, మెషిన్ గన్నులు, బాంబులు, ఇతర యుద్ధ సాధనములను, ఉపయోగించుట, మంచిస్థితిలో నుంచుట, వాటికి మరమ్మతులు చేయుట, పుష్కలపరచుట మొదలైన పనులన్నియు చేయవలసియుండును. విద్య: మెట్రిక్యులేషన్ గాని దానికి సమానమైనది గాని, ట్రేయినింగు పొందుకాలములో అంతా కలిసి నెలకు రు 60/-ల జీతము.

2 వైర్లెస్ ఆపరేటర్లు:-వీరు వైర్లెస్ పనిముట్లను వాడుచు, రేడియో పరికరములకు స్వల్పమైన మరమ్మతులు చేయవలెను. ఎక్యుములేటర్ చార్జింగు ప్లాంటులను నిర్వహించుటకు, విజువల్ సిగ్నలింగ్ పనిచేయుటకు బాధ్యత వహించియుందురు. విద్య: మెట్రిక్యులేషన్ గాని దానికి సమానమైనది గాని. ట్రేయినింగుపొందుకాలములో అంతా కలిపి నెలకు రు 60/-ల జీతము.

3 సమాస్తాలు - జనరల్ డ్యూటీలు. పౌరజీవనమున మామూలుగా గుమాస్తాలు చేయవలసిన పనులు వీరు నిర్వర్తింపవలసియుండును. అయితే, వీరికి భారతవైమానికదళమునకు సంబంధించిన కార్యనిధానము నేర్పబడును. విద్య: మెట్రిక్యులేషన్ గాని దానికి సమానమైనది గాని. త్రైబ్రతు పొందుకాలమున, అంతా కలిపి నెలకు రు 65/-ల జీతము.

4 వెల్డర్లు:-ముఖ్యమైన వివిధ పనులకు ఉపయోగపడుదురు. నిపుణులుగా అయ్యేటట్లు వారికి ట్రేయినింగు యివ్వబడును. వెల్డింగు చేయవలసిన లోహమునుగురించి వాటి పనిముట్లనుసరించి వారు పూర్తిగా నైపుణ్యము కలిగియుందురు. ట్రేయినింగు కాలములో అంతా కలిపి నెలకు రు60/-ల జీతం. విద్య: మెట్రిక్యులేషన్ గాని దానికి సమానము గాని.

వారు ఆకసమున విమానములలో
యెగురుటకు తోడ్పడుడు. ఐ. ఏ. ఎఫ్.

keep them flying I.A.F

దిగువతెలిపిన జాబితాలో యే రిక్రూటింగు ఆఫీసుకైనా వ్రాసికొనుడు:—

దక్షిణపు యేరియా:

కుబ్బాన్ రోడ్, బెంగుళూరు.
పుదుప్పేట లైన్సు, మౌంట్‌రోడ్ పోస్టాఫీసు, మద్రాసు.
అవనాసీరోడు, కోయంబత్తూరు.
మధురరోడ్, తిరుచునాపల్లి.
భారత్ బిల్డింగ్, రైల్వేస్టేషన్ రోడ్, తిరువేంద్రం.
"సోరాబ్ మేన్షన్" బందరురోడ్, విజయవాడ.
రామవర్మ క్లబ్ బిల్డింగు, యెర్నాకులం.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madras.